ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :98 ఆదివారం 01 మార్చి 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

## మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కక్షసాధింపు

● పోలీస్ కేసులతో కుట్రపూరిత చర్యలు: హరీష్ రావు

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వరుసగా అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయ డాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు.

మిగతా 2లో...



## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

● టీచరల్ జీతలు తగ్గించాలని సూచిస్తారా
● విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ
● సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువే ముందని నిలదీశారు.

మిగతా 2లో...





మిగతా 2లో...

## 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై చర్చ

● అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం
● కాకినాడ ఘటనపై రేవంత్ దిగ్భాంతి

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహిం చారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చిం చారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు.

## భూదాన్ భూములు

### వ్యవహారంలో సంయమనం పాటించండి

● అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా కలెక్టర్‌కు ఆదేశం
● పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది
● మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయ మనంతో వ్యవహరించాలని కోరుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గూడు ఇచ్చే బాధ్యత నాది




మిగతా 2లో...

## బాణాసంచా ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

### మృతులు కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణ సంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.



## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ...



● పేలుడు ఘటన తరవాత యజమాని పరార్
● వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
● 44మందికి 5 లక్షల చొప్పన సాయం అందచేత
● సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు
● ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్

మిగతా 2లో...

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.



2లో

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్

● చీపురుపల్లి సిహెచ్‌సిలో ప్రారంభించిన చంద్రబాబు



## ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

● నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం)

హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు.

మిగతా 2లో...



మిగతా 2లో...

## మీ ప్రభుత్వంపై తిరగబడండి

● మీకు అండగా మా సైనిక శక్తి ఉంటుంది
● ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం

వాషింగ్టన్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు

## పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి...

● సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాం
● ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి..
● సిఎం ఆదేశాలతో ఘటనా స్థలికి అనిత

విజయనగరం,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం)

:కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనపై ఆరా తసిన సిఎం అధికారులతో మాట్లాడారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రికి ప్రమాద ఘటన గురించి అధికారులు తెలియజేశారు. దీంతో విజయనగరం నుంచే ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. ప్రమాదానికి కారణాలు...

మిగతా 2లో...



## కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం

● విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం
● చట్టబద్ధంగా కేటాయించిన రెండెకరాలు లాగేసుకుంటారా
● దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియో పోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు.



మిగతా 2లో...

ప్రజావీక్షణం
దినపత్రిక

# మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ...

మొదటిపేజీ తరువాయి

దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకు పంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకు పంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దల కేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

# పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి...

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ప్రమాదం జరిగిన సూర్య ఫైర్ వర్క్స్‌లో 20 మంది వరకు పని చేస్తున్నారని అధికారులు తెలియజేశారు. బాణసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లోనూ స్పందించారు సీఎం. బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించామని చెప్పారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని.. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఘటనా స్థలంలో అధికారులు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. పేలుడు ఘటనలో బాధిత కుటుంబాలను ఆదుకుంటామని చంద్రబాబు తెలిపారు. బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. కార్మికుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో సీఎం పర్యటన సందర్భంగా అక్కడ ఉన్న ఆమె.. హుటాహుటీన సంఘటన స్థలికి బయల్దేరి వెళ్లారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. పలువురు మృత్యువాత పడటం మాటలకు అందని విషాదం. మృతులకు నివాళులు అర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం అని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పేలుడు ఘటనపై ఇంఛార్జి మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఘటనాస్థలికి వైద్యులను పంపించి తక్షణ వైద్యసాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే హెచ్‌ఎండీఏ కు రూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామిజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్రమం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు, లక్షలాది మంది భక్తులు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు మండిపడ్డారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు, ఖమ్మంలో ఇళ్లు కూల్చి 800 మందిని రోడ్డున పడేశావు. నీ పాలనలో అంతా కూల్చడమే తప్ప, నిర్మాణం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స్ ఊఓచాః కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. వాటర్ వర్క్స్ కట్టాలంటే ఈ దేవాలయం స్థలమే దొరికిందా.. సరిగ్గా ఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239, 240 లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా, వాటర్ వర్క్స్ అక్కడ కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఆ 17 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అల్లుడికి, మేనల్లుళ్లకు, వాళ్ల అనుచరులకు భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ అక్రమంగా కట్టబెట్టారని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద నేనే స్వయంగా అడిగితే ప్రభుత్వం ఇచ్చిన జవాబు ఇది అని తెలిపారు.. 10 ఎకరాలు ఇస్తే వాళ్లు 17 ఎకరాలు కబ్జా పెట్టారని పేర్కొన్నారు. ఓపెన్ ఆక్షన్ వేస్తే ప్రభుత్వానికి వందల కోట్లు వచ్చేవి. కానీ లోపల లోపల నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. హెచ్‌ఎండీఏ నిబంధనల ప్రకారం ఓఆర్ఆర్‌కు కిలోమీటర్ లోపల ఎలాంటి క్రషర్లు ఉండకూడదు.. కానీ రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసం ఇక్కడ ఏకంగా 5 రెడీమిక్స్ ప్లాంట్లు, క్రషర్లు పెట్టించారని హరీశ్‌రావు తెలిపారు. పక్కన ఉన్న బిల్డర్లంతా తన అల్లుడి దగ్గరే కంకర కొనాలని, లేకపోతే అనుమతులు ఇవ్వమని బెదిరిస్తూ దందా చేస్తున్నారని పేర్కొన్నారు. అల్లుడికి వ్యాపారం చేసుకోవడానికి 17 ఎకరాలు ఇస్తావు కానీ.. హిందూ ధర్మాన్ని ప్రచారం చేసే శారద పీఠానికి ఉన్న రెండు ఎకరాలను మాత్రం లాక్కుని కూలుస్తావా అని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే నీ ధర్మమా.. తక్షణమే ఆ అక్రమ క్రషర్లను క్యాన్సిల్ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా నిన్న రాత్రి 11:30 గంటలకు వందలాది మంది పోలీసులు, ఎంఆర్వోలు వచ్చి ఆలయం వద్ద పీఠాధిపతిని, నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకునే ముందు పీఠాధిపతులతో మాట్లాడే కనీస సంస్కారం ఈ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఉదయం నేను ఇక్కడికి వస్తున్నానని తెలియగానే పోలీసులు, ఆర్ఐ, తహసీల్దార్ అందరూ పారిపోయారని హరీశ్‌రావు తెలిపారు. దొంగల్లా దాక్కోవాల్సిన అవసరం పోలీసులకు ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఉదయం స్వాములు పూజలు చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారని.. దేవాలయంలో ఏళ్ల తరబడి జరుగుతున్న పూజలను ఆపే హక్కు, ధైర్యం రేవంత్ రెడ్డికి ఎవరిచ్చారని నిలదీశారు. స్వామిజీ గారు వాగ్వాదానికి దిగాక అరగంట తర్వాత పూజకు అనుమతించారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లని చెప్పి రైతుబంధు, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్మెంట్ బంద్ చేసినావు.. ఇప్పుడు గుళ్లను కూడా వదులుతలేవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. దేవుని మీద పడ్డవాడు ఎవడూ బాగుపడలేదు.. నీకేదో పోయే గాలం దాపురించింది, ఆ దేవుడి శాపం నీకు తప్పక తగులుతుందని అన్నారు. క్యాబినెట్‌లో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు దయచేసి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి ఈ దేవాలయాన్ని, మఠాన్ని కూల్చకుండా కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ఈ దేవాలయ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకునే బాధ్యత మాదే అని.. ఎంత దూరమైనా పోరాడుతాం తప్ప రాజశ్యామల ఆలయాన్ని కూల్చనివ్వమని స్పష్టం చేశారు.

# భూదాన్ భూములు

మొదటిపేజీ తరువాయి

. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టింది, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సోషల్ మీడియా వార్తలపై పట్టించుకోవాల్సిన అవసరం లేదు. పేదల సంఘం చేతిలో మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో ప్రభుత్వం అండగా ఉంటుంది. భూదాన్ భూములు అక్రమాల పై ప్రభుత్వం విచారణ సాగుతుంది. పేదల ముసుగులో ఓ సంఘం చేసిన దోపిడి పై వచ్చిన పిర్యాదులు ఆధారంగా విచారణ సాగుతుంది. విచారణ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సంయమనం పాటించాలి. యూట్యూబ్ జర్నలిస్ట్ లపై పోలీస్ పిర్యాదులు వద్దు. విచారణ పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయని, వాస్తవాలు తెలిసి ఆ జర్నలిస్ట్ లు పశ్చాత్తాప పడతారు. దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు. కు ఆదేశాలు జారీ చేశాను. పేదల గుర్తింపు వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా సాగుతుంది. ఇళ్ళు లేని పేదల గుర్తింపు పూర్తవగానే వారికి ఇళ్లు నిర్మాణం చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించాను. పేదల సంఘం పేరుతో ఓ సంఘం చేసిన అరాచకం పై కమ్యూనిస్ట్ పార్టీలు వాస్తవాలు మాట్లాడారు.

# మీ ప్రభుత్వంపై తిరగబడండి

మొదటిపేజీ తరువాయి

. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్మిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజలకు బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విమక్తి కల్పించే సందర్భమని అన్నారు. 'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలాచేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు. కాగా, 'అపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు చేసింది.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

మొదటిపేజీ తరువాయి

గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్

మొదటిపేజీ తరువాయి

విజయనగరం,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్ జరుగుతోన్న వేళ ఎపి రాష్ట్రంలోనూ టీకా కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం విజయనగరం జిల్లాలోని చీపురుపల్లి సిహెచ్‌సిలో హెచ్‌పివి వేక్సినేషన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..గర్భాశయ కేన్సర్ రాకుండా బాలికలు ఈ వ్యాక్సిన్స్ వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒకసారి వ్యాక్సిన్ వేసుకుంటే జీవితాంతం రక్షణ ఉంటుందని చెప్పారు. బాలికలు, వారి తల్లితండ్రులతో మాట్లాడి యోగక్షేమాలను తెలుసుకున్నారు. చీపురుపల్లి సిహెచ్‌సి పరిశుభ్రంగా ఉందని సిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

మొదటిపేజీ తరువాయి

విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కక్షసాధింపు

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను రాజకీయంగా ఎదుర్కోలేక.. పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల సమయం నుంచి మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ నాయకులు కక్షకట్టారని, ఇప్పటికే ఆయనపై నాలుగు తప్పుడు కేసులు పెట్టారని ఆ కేసుల్లో ఆయనకు హైకోర్టు స్టే ఇచ్చినా ఎలాగైనా జైలుకు పంపాలన్న దురుద్దేశంతో వెంటనే మరో కొత్త అక్రమ కేసు పెట్టి పోలీసులు అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని హరీశ్‌రావు అన్నారు. అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరు మారాలని మల్లికార్జున్ గౌడ్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. అక్రమ కేసులతో ఇబ్బంది పడుతున్న ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై చర్చ

మొదటిపేజీ తరువాయి



మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. ఇదిలా వుంటే కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ఘటనపై సిఎం దగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 23కి చేరింది. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
ఆదివారం 01 మార్చి 2026

www.prajaveekshanam.in

# విద్యార్థులకు అర్థమయ్యేల నాణ్యమైన బోధన అందించాలి.

## సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 28(ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను , అంగన్వాడీ కేంద్రాన్ని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందరర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని బోధన విధానము విద్యార్థుల అభ్యాస స్థాయిని సామార్థ్యాలను పరిశీలించారు తరగతి గదుల్లోని వెళ్లి విద్యార్థులను పాఠ్యంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహన సామార్థ్యాలను పరిక్షించారు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఆసక్తి కలిగించే విధంగా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రతి విద్యార్థి అబ్యాసంపై ప్రత్యేక శ్రద తీసుకోవాలని, పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు రుచికరమైన, పోషక విలువలు గల భోజనం అందించాలని అన్నారు



# కాగజ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్ తొలి సమావేశం కుర్చీ కోసం గొడవ

# - సమావేశం ఉద్రిక్తత....

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 28(ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపాలిటీలో కొత్తగా ఎన్నికైన సభ్యులతో మొదటి కౌన్సిల్ మీటింగ్ నిర్వహించారు.సమావేశంలో వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన డాక్టర్ కొత్తపల్లి అనితకు స్టేజ్‌పై కేటాయించిన స్థానంలో సీటు ఇవ్వలేదని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు ఆందోళనకు దిగారు. సమావేశ వేదికపై ప్రోటోకాల్ ప్రకారం తనకు సీటు ఉండాలని అనిత డిమాండ్ చేశారు. అయితే అధికారులు సీటింగ్ వ్యవస్థపై స్పష్టత ఇవ్వకపోవడంతో వివాదం చెలరేగింది.ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్‌కు చెందిన 11 మంది కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాలని, వైస్ చైర్‌పర్సన్ హోదాకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరారు.ఈ ఘటన స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారప్రతిపక్షాల మధ్య ప్రోటోకాల్ అంశంపై రగడకు దారి తీసింది.వివాదం తీవ్రరూపం దాల్చడంతో సమావేశం నిలిచిపోయింది. సమాచారం అందుకున్న పట్టణ సీఐ సంఘటన స్థలానికి చేరుకుని బీఆర్‌ఎస్ కౌన్సిలర్లను శాంతింపజేయడానికి ప్రయత్నించారు. అధికారుల మధ్యవర్తిత్వంతో పరిస్థితి క్రమంగా అదుపులోకి వచ్చింది.

ఈ ఘటనతో మున్సిపల్ సమావేశం ఉద్రిక్తంగా మారగా, స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రోటోకాల్, గౌరవప్రదమైన వ్యవహారం వంటి అంశాలపై భవిష్యత్తులో స్పష్టమైన మార్గదర్శకాలు అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.....



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 28(ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి సి.వి రామన్ తన ప్రయోగాలతో నూతన ఆవిష్కరణలకు నాంది పలికారని రామన్ ఫలితాన్ని నిత్యజీవితంలో వివిధ రంగాలలో ఉపయోగించుకుంటున్నామని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మినరసింహం మాట్లాడుతూఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశనుండే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు.అనంతరంభౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల చేత సబ్బుల తయారి కార్యక్రమం నిర్వహించారు. రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సహజ రంగులను తయారు చేయగా,వృక్ష శాస్త్ర మరియు జంతు శాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినేటర్ డి.జనార్ధన్, ఐ.క్యు.ఎ.సి కో ఆర్డినేటర్ అధ్యాపకులు ఎం.రాజేశ్వర్ ,డా.వి.దేవెందర్,బి.వెంకటేశం,రోజ్ మేరి,కృష్ణవేణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# శ్రీ విశ్వశాంతి హై స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ...

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 28 ( ప్రజావీ క్షణం న్యూస్ )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ శ్రీ విశ్వశాంతి హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవం చాలా ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు చాలా అద్భుతమైన ప్రాజెక్టులను తయారు చేశారు. స్మార్ట్ కిచెన్, రికవరీ ఎనర్జీ ఫ్రమ్ వేస్ట్ వాటర్, ఆల్కహాల్ డిటెక్షన్ సిస్టం, ఆటోమేటిక్ స్పీడ్ కంట్రోల్ సిస్టం ఇన్ రిస్టిక్టెడ్ ఏరియాస్, స్మార్ట్ స్కూల్ బస్, ఆటోమేటిక్ రైల్వే గేట్, వంటి ఎన్నో రకరకాల ప్రాజెక్టు లను ఈ కార్యక్రమంలో నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ లంక కృష్ణ ప్రసాద్, ప్రతి సంవత్సరం సైన్స్ దినోత్సవం జరిపిస్తున్నారు. విద్యార్థులు మంచి స్థాయిలో ఎదగాలని ఆయన ఎంతో శ్రమిస్తున్నారు. కరస్పాండెంట్ లంక కృష్ణ ప్రసాద్, తో పాటు పాఠశాల ఈ ప్రాజెక్టులకు సంబంధించి మరియు ఎ టి ఎల్ లకు సంబంధించిన ప్రతీది కూడా కరస్పాండెంట్ లంక కృష్ణ ప్రసాద్, సలహా మేరకు ఉపాధ్యాయురాలు నవిత, విద్యార్థులను ఎంతో ప్రోత్సాహంతో వాళ్లకి నేర్పిస్తూ చాలా శ్రమ పడుతున్నారు. అదేవిధంగా విద్యార్థులు తమ పట్టుదలతో ప్రాజెక్టులను చాలా అద్భుతమైన రకరకాలుగా ప్రాజెక్టులను తయారుచేసి ఆ ప్రాజెక్టుకు సంబంధించి వివరాలను విద్యార్థులు చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాగజనగర్ మండలం రూరల్ ఎస్సై సందీప్ కుమార్, పాల్గొని కార్యక్రమంలో విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను చూసి చాలా ఆశ్చర్యపోయారు. విద్యార్థులు ఎంత అద్భుతంగా ప్రాజెక్టులను తయారు చేశారు. విద్యార్థులు చాలా ఆసక్తిని కలిగి ఉన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులు మరింత ఆసక్తికరమైన ప్రాజెక్టులను తయారు చేసే మంచి స్థాయిలో ఎదగగలరు అని నమ్మకాన్ని విద్యార్థులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై సందీప్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ లంక కృష్ణ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ఇందిరా, నేహా, నవిత, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# గంజాయి మత్తు నుండి యువతను కాపాడుకుందాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

-వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం

-గంజాయి రహిత నగరంగా మారుద్దాం

-గంజాయిను విక్రయించే కీలక వ్యక్తులను పట్టుకొండి

-అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించండి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 28 (ప్రజా వీక్షణం న్యూస్)

దేశ భవిష్యత్తయిన యువత గంజాయి మత్తు బానిసలు కాకుండా గంజాయి విక్రయించే మూలాల పై దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశాన్ని శనివారం కాకతీయ మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముందుగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులు, వారెంట్లు, అధికారులు, సిబ్బంది పని తీరుపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నేరాల నియంత్రణ కై తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేస్తూ కమిషనరేట్ పరిధిలో పేకాట రాయుళ్ళ పై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని, చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని, అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, అదే విధంగా యం.జి.యం, రైల్వే స్టేషన్ల ప్రాంతాల్లో సైతం సిసి కెమెరాల ను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు, కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సి సి కెమెరాల ను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్ కు అనుసంధానం చేయాలని, గంజాయి వినియోగదారున్ని పట్టుకోవడం తో మన బాధ్యత అయిపోతుందని అనుకొకుండా గంజాయిని విక్రయించే వారి గుర్తించి అరెస్టు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, అక్రమ ఇసుక రవాణాపై స్టేషన్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని, ఎవరైన ఆలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని, అలాగే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై అధికారులు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో డిసిపి లు అంకిత్ కుమార్, రాజ మహేంద్ర నాయక్, కవిత, శుభంనాగ్ తో పాటు అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, అర్.ఐ లు ఎస్.ఐ లు పాల్గోన్నారు.





# ఆర్బిట్ ఇ-టెక్నో స్కూల్ లో అద్భుత వైజ్ఞానిక ప్రదర్శన







ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఫిబ్రవరి 28 (ప్రజా వీక్షణం న్యూస్)

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్, ఆర్బిట్ ఇ- టెక్నో స్కూల్ లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా అద్భుత "వైజ్ఞానిక ప్రదర్శన" కార్య క్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి మరియు డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలను నూతన ఆవిష్కరులుగా మలవాలని, భవిష్యత్తులో వారు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి, మన దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో అందు బాటులో ఉన్న పరికరాలతో ఎన్నో కొత్త ఆవిష్కరణలు చేశారు. ఈ ప్రదర్శనలో రోబో, రాకెట్ పనితీరు, డ్రోన్ కెమెరా, పండుగల ప్రాముఖ్యతను తెలిపే చార్ట్, రక్త పరీక్ష కేంద్రం, హైడ్రాలిక్ ప్రెస్, వాక్యూమ్ క్లీనర్, డ్రిప్ ఇరిగేషన్, గ్రీన్ హౌస్, వాటర్ సైకిల్, వాటర్ ఫౌంటెన్, అగ్నిపర్వతం, జెసిబి, ఆటో రైల్వే గేట్, ఆటో ట్రాఫిక్ లైట్స్, ఆటో ఆక్సిడెంట్ అలారం, హైడ్రాలిక్ లిఫ్ట్, ఫైర్ అలారం, పరమాణు నిర్మాణం, టెలిస్కోప్ , ఎయిర్ కూలర్, మూత్ర పిండాలు, గుండె, జీర్ణ వ్యవస్థ పనిచేసే విధానం, కిరణజన్య సంయోక్రియ జరిగే విధానం, ఆమ్ల వర్షాలు, సౌర వ్యవస్థ, ప్యూరిఫికేషన్ ఆఫ్ వాటర్ మొదలగునవి 150 కు పైగా ఆవిష్కరణలు చేసినట్టు తెలిపారు. ఈ ప్రదర్శనలో సైన్స్ విభాగానికి చెందిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మహేష్, చంద్రమోహన్, అశోక్ రెడ్డి, రాహుల్ రాజ్, రూపాదేవి, శ్వేతా రెడ్డి, రసజ్ఞ, స్వర్ణలత , ప్రవళిక మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

## సంపాదకీయం

# చెంపదెబ్బ... గోడదెబ్బ !

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమకి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధం చాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్త తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి.

# కోరిన కోరికలు తీర్చే మినీ తిరుపతి ఇంద్ర కీలాద్రి



కోరిన కోరికలు తీర్చే దైవంగా బాసిల్లుతున్నమినీ తిరుపతిగా ప్రఖ్యాతి పొందిన మహబూబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ఇందకీలాద్రి పర్వతంపై కొలువున్న పద్మావతి అలివేలు మంగమ్మ సహిత వెంకన్న బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నాయి ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు బ్రహ్మోత్సవ శోభతో నిండాయి ఈ ప్రాంత భక్తుల కొంగుబంగారంగా వేంచేసిన శ్రీనివాసుడు సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాటు చేశారు మార్చి 3 నిండు పౌర్ణమి హోలీ రోజున జరిగే స్వామివారి కల్యాణోత్సవానికి జిల్లా నుంచి కాకుండా ఉమ్మడి ఖమ్మం నల్గొండ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి భక్తులు అధిక సంఖ్యలు తరలి వస్తారు ఆలయానికి ఒక పురాణ కథ వుంది ఒకరోజు సంధ్య సమయంలో కొందరు పశువులు కాపారులు చూస్తుండగా సుమారు ఎనిమిదేళ్ల వయసుగల బాలుడు దిగంబరంగా ఇంద్రకీలాద్రి పర్వతం పైకి పరిగెత్తినట్లుగా అక్కడ అదృశ్యం అయ్యాడని అంతలోనే కారు చీకట్లో అమ్ముకున్నాయని పశువుల కాపరు లు గ్రామానికి గ్రామస్తులకు జరిగిన విషయాన్ని చెప్పారట అదే రోజు రాత్రి గ్రామంలో చిన్న పిల్లలు పాల కోసం తపించి ఎవరు పాలు తాగాకపోవడం చెట్లు ఊగకుండా వుండడము నిద్రలో ఉన్నవారు కలవరానికి గురి కావడము అలవాటు ప్రజ్సలు తావు లేక భూమిని పట్టుకున్నట్లు వుండడము వెయ్యి ఏనుగులు గ్రామము మీద ఉన్నట్లు దిగంబర బాలుడు పరుగెత్తిన మార్గం గుండా రబ్బరు బంతులు మాదిరిగా సుమారు మూడు కిలోమీటర్ల వరకు విస్తరించినట్టుగా కథ ప్రచారంలో ఉంది ఆనాడు వెలువడిన శబ్దాలకు చుట్టుపక్కల ప్రజలు ఉలిక్కి పడి అక్కడికి తరలివచ్చి బాలి కకు పూనకం రూపములో వచ్చి సర్ప ఆకారం లో స్వయం శక్తులు గల దేవుడు గా పడుతున్న సమయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి తన మహిమతో అక్కడ ఉన్న ఒక బాలికగా పూనకా రూపంలో వచ్చి తన సర్పవరంలో స్వయం శక్తి స్వరూపడగా భక్తులను తరింప చేయడానికి అవతరించారని ఆంతర్యాన్ని తెలియజేసినట్లు చెబుతారు బ్రహ్మోత్సవాల మార్చి 1 న ఫాల్గుణ త్రయోదశి రాత్రి 8 గంటలకు తలక్కంతో బ్రహ్మోత్సవాల ప్రారంభం కానుండగా 2 న బింద తీర్థం ప్రాబోధిత ప్రబంధ సేవ కాలం పరమపదోత్సవం తీర్థ ప్రసాదం గోష్టి 3 న విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం అంకురార్పణం బీరీ పూజ దేవతరోహణం హోమం బలి పురాణం తర్వాత రాత్రి 8 గంటలకు స్వామీ కళ్యాణం 4 న బలి పురాణం పురవీధి సేవ సదసస్యాము తీర్థ ప్రసాద గోష్టి మార్చి 5 న పూర్ణాహుతి ధ్వజపట ఉద్వాసన పుష్పయాగం ఏకాంత సేవ మహా దాశ్రీర్వముతో ఉత్సవాలు ముగింపు జరుగుతాయి అలాగే భూపాల్ పల్లి జిల్లా రేగొండ మండలము కోటంచ లో నరసింహ స్వామి జాతర హనుమకొండ లోని ఎర్ర గట్టు వెంకన్న జాతర వరంగల్ గీసు గొండ మండలము లోని కొమ్మాల జాతరలు కూడా వైభవమూగ జరుగుతాయి హోలీ పర్వదినము న పెద్ద యెత్తున భక్తులు ఆయా జాతరలకు తరలి వస్తారు భక్తులకు ఇబ్బంది కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలి జాతరకు పోదాం ఆ స్వాముల కరుణ కటాక్షాలు పొందుదాం

# పదవీ విరమణ సందర్భంగా ఎ.ఆర్ ఎస్.ఐ ను ఘనంగా సన్మానించి, కో-ఆపరేటివ్ చెక్ ను అందించిన జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 28(ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ , ఎ.ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస్ కు శాలువా కప్పి సత్కరించారు. పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ కి సంబందించిన పొదుపు రూపాయలు 1,57,146 విలువ గల చెక్ ను అందించారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో సేవలందించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చినందుకు ఎస్పీ ఆయన సేవలను ప్రశంసించారు. విధి నిర్వహణలో, శాంతిభద్రతల పరిరక్షణలో శ్రీనివాస్ పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు.శ్రీనివాస్ 1989 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి, నిరంతర కృషి, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ 2016 లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2021లో ఎ.ఆర్.ఎస్.ఐ గా పదోన్నతి పొందారు. గతం లో పోలీస్ షీ టీమ్ ఇంచార్జ్ గా , తదితర విభాగాల్లో పని చేశారు. సుమారు మూడు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో సేవలందించి, బాధ్యతాయుతమైన విధి నిర్వహణతో సహచరులకు ఆదర్శంగా నిలిచారని ఎస్పీ తెలిపారు.పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ వామన మూర్తి, ఆర్.ఐ



స్పెషల్ పార్టీ శ్రీనివాస్, ఆర్.ఐ హోమ్ గార్డ్స్ విద్యాసాగర్, జిల్లా పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు స్వామి, ఎ సూపరింటెండెంట్ ఖాలీముద్దీన్, బి సూపరింటెండెంట్ రవి కుమార్, పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ ఇంచార్జ్ జాఫర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొన్న ఆత్రం సుగుణక్క..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 28(ప్రజా వీక్షణం న్యూస్)**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అనంతగిరి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం పెరిగిందని, దాంతో అన్ని వర్గాల ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడిందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కొమురం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు వికారాబాద్ జిల్లా



అనంతగిరిలో నిర్వహిస్తున్న పది రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉపాధి హామీ పనుల ప్రదేశాలను సుగుణక్క సందర్శించారు. పలువురు డీసీసీ అధ్యక్షులతో కలిసి కూలీలతో మమేకమై పనుల్లో పాల్గొన్నారు. పనుల అమలు విధానం, కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, చెల్లింపులపై కూలీలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, పేదల ఆర్థిక భద్రతపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి, ఆదాయం కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు.గ్రామీణ పేదల జీవనాధారంగా మారిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. నిధుల కోతలు, పనిదినాల తగ్గింపు వంటి చర్యలు పేద కుటుంబాల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు.పేదలు, కూలీల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని సుగుణక్క స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డీసీసీ అధ్యక్షులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన

**ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

రోడ్డు భద్రతపై బాల్కొండ పోలీసులు శనివారం కిసాన్ నగర్ లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై శైలేందర్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుళ్లు భాస్కర్, వాసుదేవ్ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ప్రమాదాల నివారణకు తగిన భద్రత చర్యలు పాటించాలని కోరారు.



# సీఎం కప్ పోటీలలో జిల్లా పేరును గొప్పగా నిలిపారు : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**ప్రజా వీక్షణం న్యూస్, నిర్మల్ బ్యూరో ఫిబ్రవరి 28.**

రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటి, జిల్లా పేరును నిలబెట్టారని, కలెక్టర్ అభిలాష అభినవ్ సంతోషం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సీఎం కప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా క్రీడాకారులు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారని అన్నారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో జిల్లాకు 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 13 కాంస్య పతకాలు కలిపి మొత్తం, 25 పతకాలు వచ్చాయని తెలిపారు. ఈ ఫలితాలు జిల్లా క్రీడాకారుల అద్భుత ప్రతిభకు కొలమానమని పేర్కొన్నారు. ఇందుకు గానూ, యువజన క్రీడల శాఖ అధికారులకు, కోచ్ లకు, ఉపాధ్యాయులకు, క్రీడల్లో ప్రోత్సహించినందుకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాల్లో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, డీఈవో భోజన్న, సిపిఓ జీవరత్నం, కోచ్ లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్, సీ.పీ

**ప్రజా వీక్షణం న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 28 :**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సందర్శించారు. అంతకుముందు మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని పరిశీలించారు. సుదీర్ఘ కాలం నుంచి పలు పనులు పెండింగ్ లోనే ఉండడం గమనించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఒకింత అసహనం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జీ.జీ.హెచ్ లో కొనసాగుతున్న ప్రసూతి సేవల విభాగాన్ని వెంటనే ఎం.సీ.హెచ్ లోకి మార్చాలని ఆదేశించారు. అనంతరం జీజీహెచ్ లో ఆసుపత్రి పనితీరుపై సంబంధిత వైద్యులతో ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష జరిపారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, కొత్తగా అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలు, ఇంకనూ సమకూర్చాల్సి ఉన్న సదుపాయాలు తదితర వాటి గురించి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వైద్య విభాగాల అధిపతులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలని, అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తామని సూచించారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతిరోజు 2000 మంది వరకు అవుట్ పేషంట్ రోగులు జీజీహెచ్ కు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరు మెరుగుపడేలా చూడాలన్నారు. అన్ని విభాగాలలో 180 మంది వైద్యులు, సరిపడా సిబ్బందితో పాటు అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జీజీహెచ్ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మేజర్, మైనర్ సర్జరీలతో పాటు షుగర్, బీపీ, డెంగ్యూ, మలేరియా, థైరాయిడ్ వంటి వ్యాధి నిర్ధారణ టెస్టులు ఉచితంగా చేస్తారని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో వీటికి వేల రూపాయల రుసుము వసూలు చేస్తారని అన్నారు. అన్ని విభాగాలలో ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిపుణులైన వైద్యులు, వారికి అనుబంధంగా వైద్య విద్యను అభ్యసిస్తున్న



మెడికోలు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జీజీహెచ్ లో కీలు మార్పిడి శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తుండడం జరుగుతోందని, డెంటల్ విభాగం ఆధ్వర్యంలో ఎంతో ఖర్చుతో కూడుకుని ఉన్న సర్జరీలను కూడా స్థానికంగా చేస్తున్నారని అన్నారు. విద్యా, వైద్య రంగాల పని తీరును మరింతగా మెరుగుపర్చాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆసుపత్రికి అవసరమైన ఆధునాతన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయిస్తున్నామని గుర్తు చేశారు. కొంతమంది సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమీక్షలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాములు, వివిధ విభాగాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన సంగమ ప్రైవేట్ పాఠశాలలో సైన్స్ అండ్ మాథ్స్ ఫెయిర్

### ముఖ్య అతిథిగా పాల్గొన్ననేరడిగం పంచమసిద్ధ లింగ మహాస్వామి....

**ప్రజా వీక్షణం న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా**

మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సంగమ ప్రయివేట్ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ కు ముఖ్య అతిథిగా నేరడుగం పంచమసిద్ధ లింగ మహాస్వామి కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ పాల్గొన్నారు. అనంతరం పంచమసిద్ధ లింగ మహాస్వామి మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం మానవుని జీవితంలో ఎన్నో మార్పులు తెచ్చింది రాతి పనిముట్ల నుంచి కృత్రిమ మేధ వినియోగం వరకు సైన్స్ అనేక అద్భుతాలకు కారణమైంది. ప్రాచీన కాలం నుంచి మన దేశంలో విజ్ఞాన శాస్త్ర అభివృద్ధి జరిగింది ఎందరో శాస్త్రవేత్తలు తమ మార్గదర్శకత్వంతో భారత్ లో శాస్త్రీయ పురోగతి కృషి చేశారు. వారిలో ఒకరు శ్రీనివాస్ రామానుజన్ రామన్ ఎఫెక్ట్ కనుకోవడం ద్వారా భౌతిక శాస్రం లో 1930 లో నోబెల్ పురస్కారం అందుకున్నారు. అలాగే సైన్స్ రంగంలో నోబెల్ బహుమతి అందుకున్న ఆసియాలో మొదటి వ్యక్తి రామానుజన్ అని విద్యార్థులు బాగా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మండల విద్యాధికారి నిజాముద్దీన్ మరియు కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ విద్యార్థి అనుకుంటే సాధించలేనిది ఏది లేదు అని ఇష్టపడి చదివి భవిష్యత్తులో సైంటిస్టులుగా ఇంజనీర్లుగా గొప్ప డాక్టర్లుగా కావాలని కోరారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ మరియు మాథెమాటిక్స్ మోడల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్,పిఆర్టియు జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, హిందూపూర్ సర్పంచ్ అశ్విని మహేష్,మలికార్జున,అశోక్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



# ధాన్యం నిలువ చేసేందుకు వీలుగా గోడౌన్ లు సిద్ధం చేయాలి

### ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి- కలెక్టర్ తో కలిసి అధికారులతో సుదీర్ఘ సమీక్ష

**ప్రజా వీక్షణం న్యూస్ నిజామాబాద్, ఫిబ్రవరి 28 :**

ప్రస్తుత సీజన్ లో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించే వరి ధాన్యాన్ని నిలువ చేసేందుకు వీలుగా గోడౌన్ లను గుర్తించాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని స్టేట్ ఛాంబర్ లో శనివారం ఆయన కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి అధికారులతో సుదీర్ఘ నిర్వహించారు. ఒక్కో శాఖ వారిగా అభివృద్ధి పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యం ఎంత, లేవీ రూపంలో వారు ఎఫ్ సీ ఐ కి ఎంత పరిమాణంలో బియ్యం నిల్వలు అందించారు, ఇంకా ఎంత లేవీ రావాల్సి ఉంది, ఎన్ని గోడౌన్ లు అందుబాటులో ఉన్నాయి తదితర వివరాల గురించి సివిల్ సప్లై అధికారులను ఆరా తీశారు. ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ధాన్యం నిల్వ కోసం సరిపడా గిడ్డంగులను అందుబాటులో ఉండేలా ఇప్పటినుండే స్పష్టమైన ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని అన్నారు. లేవీ అందించడంలో విఫలమైన 57మంది డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుండి రూ. 276 కోట్లు రికవరీ చేసేందుకు నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అవసరమైన అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా మెరుగుపరిచే పనులు వేగంగా జరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా పర్యవేక్షణ చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఇసుక అక్రమ



రవాణాను పూర్తిస్థాయిలో నిరోధించాలని, క్షేత్రస్థాయిలో గట్టి నిఘా ఉంచాలన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తంగిడిగి సర్పంచ్ నింగప్ప

### పార్టీ కండువా కప్పిన మంత్రి వాకిటి శ్రీహరి

**ప్రజా వీక్షణం న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా**

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన తంగిడిగి గ్రామ సర్పంచ్ కంప్లి నింగప్ప గ్రామానికి చెందిన కొంతమంది నాయకులతో కలిసి శనివారం మక్తల్ లో మంత్రి వాకిటి శ్రీహరి నివాసంలో మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం పార్టీ కండువా కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలు,జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆయా గ్రామాల్లోని సర్పంచులు మరియు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అనంతరం సర్పంచ్ నింగప్ప మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి గేయంగా పనిచేస్తానని అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ, కిరప్ప గౌడ,కురువ దొడ్డప్ప,మునీర్, గుంతకల్ బాబు, వడ్డే బసలింగప్ప, పూజారి మల్లప్ప,డీలర్ చాంద్, పోలీస్ పాటిల్ బసప్ప,హన్మంతు,రాచప్ప, కావలి హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు.






## అమరచింతలో శ్రీ. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం గర్భగుడి ముహూర్తం

**ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రంలో శ్రీ. శ్రీ. ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శనివారం వేద పండితులు సత్యం శర్మ మంత్రోచన చేశారు. గడప ముహూర్త కార్యక్రమానికి మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి అయన సతీమణి దేశాయి గీత వారి కుమారుడు దేశాయి సుదాన్స్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్, కౌన్సిలర్లు మెర్వ రాజు, డి. సి.మాధవి రాజేందర్, ఆలయనిర్మాణ కమిటీ శేఖర్ రెడ్డి, తాటికొండ రమేష్, కొట్టం వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మారెడ్డి గోపాల్ రెడ్డి, న్యాయవాది రామన్ గౌడ్, భీమా పందరయ్య, మాదారం చిన్న వెంకటరెడ్డి, ఏ.కే. వెంకటేశ్వర్ రెడ్డి, మోదీ మనోహర్ రాజ్, చికెన్ శివాజీ, మరేడి కృష్ణారెడ్డి, బండల వెంకట్ రాములు, శంకర్ నాయక్, కొంగరి కృష్ణమూర్తి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
ఆదివారం 01 మార్చి 2026
7
www.prajaveekshanam.in

## వికారాబాద్‌లో ఇఫ్తార్ విందు.. పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

ప్రజా వీక్షణం న్యూస్ నిజామాబాద్

పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా వికారాబాద్ పట్టణంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం లో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ.. రంజాన్ మాసం శాంతి, సహనం, సేవా భావం మరియు మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, సామరస్యం పెంపొందించడంలో ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసిమెలిసి జీవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు సమానత్వానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం కల్పించడం ప్రభుత్వం మరియు రాజకీయ పార్టీల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ విభాగం ప్రతినిధులు, యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




# తెలంగాణ హక్కుల కోసం రాజ్యసభలో.. ఎంపీ పదవికి న్యాయం చేసిన కేఆర్ సురేష్ రెడ్డి

ప్రజా వీక్షణం న్యూస్ హైదరాబాద్ బ్యూరో

బీఆర్ఎస్ రాజ్యసభ పక్ష నేత, కేఆర్ సురేష్ రెడ్డి పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగ సమస్యలు, కేంద్ర నిధులు, అభివృద్ధి ప్రాజెక్టులు మరియు సామాజిక సంక్షేమ అంశాలపై నిరంతరం గళమెత్తుతున్నారని మాజీ టెలికాం డైరెక్టర్ సాహిద్ అలీ అన్నారు. ఆయన మాటల్లో యథాతథంగా.. 2026 కాలంలో ఆయన అడిగిన ప్రశ్నలు, చేసిన ప్రసంగాలు తెలంగాణ సమస్యలను జాతీయ స్థాయిలో చర్చకు తీసుకువచ్చాయి. రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన సురేష్ రెడ్డి, తెలంగాణలో నెలకొన్న యూరియా కొరతపై కేంద్రాన్ని ప్రశ్నిస్తూ ఎరువుల సరఫరాను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. పంట భీమా పథకం అమలులో లోపాలున్నాయని, నష్టపోయిన రైతులకు క్షేత్రస్థాయిలో న్యాయం జరగడం లేదని సభా దృష్టికి తెచ్చారు తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలో ముందంజలో ఉందని, రైతులకు కొనుగోలు భరోసా, మద్దతు ధర, ఎరువుల సరఫరా విషయంలో కేంద్రం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. మత్స్యకారులకు అందుతున్న భీమా పథకాల అమలుపై కూడా కేంద్ర సమాధానం కోరారు. రాష్ట్ర హక్కులు, నిధుల విషయంలో కూడా ఆయన గట్టిగా వాదిస్తున్నారు. రాష్ట్రాల నిధుల పంపిణీపై చర్చలో తెలంగాణకు రావాల్సిన వాటా తగ్గుతోందని, కేంద్రానికి చెల్లించే ప్రతి



రూపాయికి తిరిగి తక్కువ నిధులు వస్తున్నాయని పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి నదీ జలాల విషయంలో తెలంగాణకు న్యాయం చేయాలని, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కు జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్య, ఉపాధి, సామాజిక అంశాల్లో కూడా ఆయన చురుకుగా స్పందించారు. ఐటీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఉద్యోగాలపై ప్రభావం ఏమిటని కేంద్రాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో అంగన్‌వాడీ ఖాళీల భర్తీపై వివరణ కోరారు. హైదరాబాద్ యూనివర్సిటీ భూముల అంశంపై ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీ విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కూడా ఆయన సభలో ప్రస్తావించారు. నిజామాబాద్ రైతుల డిమాండ్ అయిన జాతీయ పసుపు బోర్డుకు బడ్జెట్‌లో ప్రస్తావన లేకపోవడం నిరాశ కలిగించిందని విమర్శించారు. మూసీ నది పునరుద్ధరణలో కేంద్ర సహకారం అవసరమని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని కేంద్ర భూముల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని కోరారు. సిరిసిల్ల టెక్స్టైల్ రంగానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని, పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అంశంలో తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని అన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వద్ద రానున్న పుష్కరాల కోసం కేంద్రం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.ప్రజాస్వామ్య అంశాలపై కూడా ఆయన తన స్వరం వినిపించారు. ఓటర్ల జాబితాలో అక్రమంగా పేర్లు తొలగింపును అరికట్టాలని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని డిమాండ్ చేశారు. చారిత్రక అంశాల ప్రస్తావనలో భాగంగా వందేమాతరం గేయ ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థుల పాత్రను సభలో ప్రస్తావించారు. సురేష్ రెడ్డి మాట్లాడుతూ, “రైతు, విద్యార్థి, కార్మికుడు, రాష్ట్ర హక్కులు ప్రతి అంశంలో తెలంగాణ స్వరం రాజ్యసభలో వినిపిస్తూనే ఉంటుంది. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ లేదు” అని స్పష్టం చేశారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, తెలంగాణ సమస్యలను జాతీయ స్థాయిలో నిరంతరం ప్రస్తావిస్తూ సురేష్ రెడ్డి రాష్ట్రానికి బలమైన స్వరంగా నిలుస్తున్నారని చెబుతున్నారు రాజ్యసభలో తెలంగాణ హక్కుల కోసం గళమెత్తుడానికి ఎవరు ఉండరు అన్నారు.

## గల్ఫ్ మృతుల కుటుంబాల దీనస్థితిపై అధ్యయనం

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్

ముస్తాబాద్ మండలంలో గల్ఫ్ దేశాలలో ఉపాధి కోసం వెళ్లి ఆకస్మికంగా మరణిస్తున్న కార్మికుల కుటుంబాల పరిస్థితులను, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను జాతీయ స్థాయిలో వెలుగులోకి తెచ్చేందుకు ఢిల్లీకి చెందిన ప్రముఖ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ పూనమ్ అగర్వాల్ శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా గూడెం, పోతుగల్, వేములవాడ కేంద్రంలో పర్యటించారు. 20/08/2022 లో దుబాయ్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందిన బీమా మరియు ఆర్గాన్స్ డొనేట్ పరిహారం ఇప్పించడం కొరకు దొంతు నరసయ్య నివాసానికి ఆమె వెళ్లారు. ఈ సందర్భంగా నరసయ్య భార్య పుష్పలత, మరియు ఇద్దరు కూతుళ్లు శృతి, నితుషా, ను కలిసి వారిని పరామర్శించారు. నరసయ్య మరణానికి గల కారణాలు, మరణించిన తర్వాత మృతదేహం స్వదేశానికి రావడానికి ఎన్ని రోజులు పట్టింది, ప్రభుత్వం నుండి ఏవైనా ఆర్థిక సాయం అందిందా వంటి వివరాలను ఆమె ఆరా తీశారు. గల్ఫ్ దేశాల్లో భారతీయులు మరణించినప్పుడు ఎదురయ్యే ఇబ్బందులను అధ్యయనం చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎన్నారై అడ్వైజర్ కమిటీ సభ్యులు స్వదేశ్ పరికిపండ్ల, ఎన్ఆర్ఐ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల రాజు, గుండెల్ని శ్రీనివాస్, ఎల్లయ్య బాలయ్య పాల్గొన్నారు.



## జాతీయ వైజ్ఞానిక దినోత్సవం

ప్రజా వీక్షణం న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారము హెచ్ఎం నిమ్మరాజిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ పరికరాలు ప్రయోగాలను ప్రదర్శించి అవగాహన కలిగించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జంగిటి ఆనందం, రాజ్ మహమ్మద్, రవీందర్, వీరస్వామి పాల్గొన్నారు.



## లండన్ అగ్నిప్రమాదంలో నిజామాబాద్ యువకుడు మృతి

నిజామాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

లండన్‌లోని క్రొయిడాన్ ప్రాంతంలో మూడు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో ఎపి కి చెందిన గొంతి అభిషేక్ ప్రాణాలు కోల్పోగా, తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న నిజామాబాద్‌కు చెందిన సాయి శ్రీకర్‌ను వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. ఒకే రూమ్‌లో ఉంటున్న వీరు ఎంబీఏ పూర్తిచేసి పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ అగ్నిప్రమాదం నుంచి తప్పించుకున్న మరో విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. లండన్ డుప్పాస్ హిల్స్ టెర్రాస్‌లోని రెండు అంతస్తుల నివాసంలో రెండు రోజుల క్రితం గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకు మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సాయి శ్రీకర్ అవయవాలను దానం చేసేందుకు అంగీకరించినట్లు నిజామాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న అతడి తల్లిదండ్రులు వెల్లడించారు.

# పెరిగిన మిర్చి ధరలతో రైతుల్లో ఆనందం

## గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగినట్లు వెల్లడి

వరంగల్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

మిర్చి రైతులకు మళ్లీ చాలాకాలం తరవాత మద్దతు ధరలను మించి ధరలు దక్కుతున్నాయి. ఆలస్యంగా అయినా ధరలు దక్కడంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ చుట్టుపక్కల రైతులు మిర్చిని నాణ్యతతో పండిస్తున్నట్లు వెల్లడించారు. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో చపాట దేశీ మిర్చి ధరలు పెరిగాయి. నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకున్నాయని రైతులు అన్నారు. ఈ–నామ్ విధానంలోని ఈ–వేలంలో వ్యాపారులు క్వింటాకు గరిష్టంగా రూ.18,789, కనిష్టంగా రూ.17,521, సగటున రూ.18,489 ధరల చొప్పున ఖరీదులు చేశారు. మార్కెట్‌లో ఈ నెల మొదటివారంలో మిర్చి సీజన్ ప్రారంభం కాగా, తొలుత క్వింటాకు రూ.16,300 నుంచి రూ.16,800 వరకే సగటు ధరలు ఉన్నాయి. మార్కెట్‌కు వరుస సెలవుల అనంతరం ఈనెల 18న సగటు ధర రూ.17,011ఉండగా క్రమంగా పెరుగుతూ తాజాగా రూ.18,489కి చేరింది. ఖమ్మం, వరంగల్ మార్కెట్ల రాబడులు, కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న నిల్వలు, ఇతర దేశాల ఎగుమతుల అంశాలన్నీ ఇక్కడి మిర్చి ధరలను ప్రభావితం చేస్తున్నట్లు వ్యాపారులు విశ్లేషిస్తున్నారు. 2021–22లో మిర్చి ధరలు, ముఖ్యంగా దేశీ మిర్చి ధర క్వింటాకు లక్ష రూపాయల వరకు పలికింది. ఆ తరువాత గడిచిన నాలుగేళ్లుగా రూ.30వేల నుంచి రూ.40వేలు.. తేజ, వండర్‌హాట్, యూఎస్ 341 లాంటి రకాలకు రూ.12వేల నుంచి రూ.16వేలు పలికాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అనేక మంది రైతులు మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు. ప్రస్తుత సీజన్‌లో కొంత కాలంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. శుక్రవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్లో దేశీ మిర్చి క్వింటాకు రూ.50 వేలు పలికింది. జియోట్యాగింగ్ కలిగిన దేశీ మిర్చికి విదేశాలలో మంచి డిమాండ్ ఉండడంతో



ఎగుమతులు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. కాగా, వరంగల్ వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం మిర్చి ధరలు గరిష్టంగా క్వింటాకు ఈ విధంగా ఉన్నాయి. తేజ – రూ.18,700, వండర్‌హాట్ – రూ.36వేలు, దీపిక రూ.30 వేలు, యూఎస్ 341 – రూ.22.100, ఎల్లో మిర్చి (తేజ) రూ.23 వేలు, తాలు మిర్చి రూ.12వేలు ధర పలికాయి. కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం 45 మంది రైతులు 495 బస్తాల్లో తేజరకం మిర్చి విక్రయానికి తీసుకువచ్చారు.

## మిషన్ భగీరథ నీరు కలుషితం..

ప్రజా వీక్షణం న్యూస్ ప్రతినిధి బాల్కొండ



బాల్కొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారము మిషన్ భగీరథ త్రాగునీరు కలుషితంగా రావడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యేలా కలుషిత తాగునీరు సరఫరా అవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మిషన్ భగీరథ ఈఈని వివరణ కోరగా, ఆయన దీనిపై పరిశీలన చేస్తానని పేర్కొన్నారు. అనంతరం మేజర్ గ్రామ సర్పంచ్ గాండ్ల రాజేష్ దృష్టికి కలుషిత త్రాగునీరు అంశాన్ని తీసుకుపోగా ఆయన స్పందించారు. గతంలో గ్రామంలో వాటర్ ట్యాంకులలో కలుషితం నీరు రావడంతో మిషన్ భగీరథ సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించి సురక్షితమైన నీటిని అందించడం జరిగిందని, గ్రామంలో కలుషితం నీరు వచ్చినట్లు తమ దృష్టికి వచ్చిందని ప్రజలకు సురక్షితమైన నీరు సరఫరా చేసినప్పుడే మిషన్ భగీరథ సిబ్బంది ఏ రోజుకు ఆరోజు గ్రామపంచాయతీ కార్యాలయానికి విచ్చేసి, నీటి సరఫరా సక్రమంగా జరిగినట్లుగా వారి రిజిస్టర్లో సంతకాలు తీసుకుంటారని, కలుషిత త్రాగునీరు సరఫరా కావడంతో, స్వచ్ఛమైన నీరు సరఫరా అయ్యాకనే సంతకాలు చేస్తామని సర్పంచ్ గాండ్ల రాజేష్ పేర్కొన్నారు.

## వికారాబాద్‌లో విషాద ఘటన–ఆత్మహత్య చేసుకున్న మహిళా కానిస్టేబుల్

వికారాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

వికారాబాద్‌లో విషాదం నెలకొంది. పట్టణంలోని గంగారాం సాయి బాబా కాలనీలో మహిళా కానిస్టేబుల్ బలిజ దివ్య ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సాయిబాబా కాలనీకి చెందిన బసవరాజ్ హోంగార్డుగా పనిచేసి ఆరేళ్ల క్రితం మరణించాడు. అతని మూడో కుమార్తె బలిజ దివ్య 2020వ బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్. గత ఐదేళ్లుగా వికారాబాద్ జిల్లా ధారూర్ పోలీస్ స్టేషన్‌లో ఆమె విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే శనివారం తెల్లవారుజామున తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బలిజ దివ్య మృతదేహం వద్ద ఒక సూసైడ్ లెటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ప్రియమైన అమ్మ, నా కుటుంబసభ్యులు నేను ఇటువంటి నిర్ణయం తీసుకున్నందుకు నన్ను క్షమించండి. నా చావుకు ఎవరు కారణం కాదు. మెంటల్ స్ట్రెస్ తట్టుకోలేక ఈ రాంగ్ స్టెప్ తీసుకుంటున్నా. అమ్మా.. నీకు నేను భారం కాకూడదని ఈ నిర్ణయం తీసుకున్నా. నాన్న ఉంటే బాగుండే అమ్మ. నాన్న లేనందుకే నీకు ఇన్ని కష్టాలు.

## నిజామాబాద్‌లో కర్కశ కొడుకు దుర్మార్గపు చర్య తల్లిపై దారుణంగా దాడి...

## బతికుండగానే మంటల్లోకి నెట్టి

నిజాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):

నిజామాబాద్ జిల్లాలోని కోటగిరిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. వృద్ధురాలైన తన కన్నతల్లిని మద్యానికి బానిసైన ఓ కొడుకు సజీవ దహనం చేశాడు. కోటగిరికి చెందిన భూమవ్వ కొడుకు మద్యానికి బానిసై రోజూ డబ్బుల కోసం తల్లిని వేధించేవాడు. ఈ క్రమంలో శనివారం కూడా డబ్బుల కోసం భూమవ్వతో గొడవపడ్డాడు. ఆమె తన దగ్గర డబ్బులు లేవని చెప్పడంతో దాడి చేసి చంపాడు. తల్లిపై ఇంట్లోని పాత దుస్తులు వేసి నిప్పంటించాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మరోమారు యుద్ధమేఘాలు

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణి దాడులు-ప్రతిదాడులకు దిగిన ఇరాన్

**టెలిఅవీవ్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

మరోమారు యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణ దాడులకు దిగింది. అణు ఒప్పందంపై అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు పాల్పడింది. టెహ్రాన్ అంతటా పేలుళ్లు వినిపించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగ వ్యాపించింది. అమెరికా సాయంతోనే ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిని తామే చేశామని టెల్‌అవీవ్ ప్రకటించింది. శత్రు దేశం నుంచి పొంచివున్న ముప్పును తప్పించేందుకు ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కట్జ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఈ క్రమంలో టెల్‌అవీవ్ సైన్యం తమ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. వైమానిక దాడులు జరిగే అవకాశం ఉన్నందున దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించింది. టెల్‌అవీవ్‌తో సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. స్కూళ్లు, కార్యాలయాలను మూసివేయాలని ఆదేశించింది. ఈ దాడుల్లో అమెరికా హస్తం కూడా ఉన్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా దాడుల నేపథ్యంలో పౌర విమానాలకు ఇజ్రాయెల్ తన గగనతలాన్ని మూసివేసింది. స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. అటు ఇరాన్, ఇరాక్‌లు కూడా గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఇరాన్‌లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోయాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేపట్టింది. ఇరాన్ వైపు నుంచి క్షిపణులు దూసుకెళ్లాయి. ఈ మేరకు ఆ దేశ మిలిటరీ వెల్లడించింది. ఇజ్రాయెల్-అమెరికా కలిపి కొన్నిగంటల క్రితం ఇరాన్‌పై దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌వైపు నుంచి స్పందన వచ్చింది.

# మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కక్షసాధింపు

## పోలీస్ కేసులతో కుట్రపూరిత చర్యలు: హరీష్ రావు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వరుసగా అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను రాజకీయంగా ఎదుర్కోలేక.. పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల సమయం నుంచి మల్లికార్జున్ గౌడ్‌పై కాంగ్రెస్ నాయకులు కక్షకట్టారని, ఇప్పటికే ఆయనపై నాలుగు తప్పుడు కేసులు పెట్టారని ఆ కేసుల్లో ఆయనకు హైకోర్టు స్టే ఇచ్చినా ఎలాగైనా జైలుకు పంపాలన్న దురుద్దేశంతో వెంటనే మరో కొత్త అక్రమ కేసు పెట్టి పోలీసులు అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని హరీశ్‌రావు అన్నారు. అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న పోలీసుల తీరు మారాలని మల్లికార్జున్ గౌడ్‌ను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. అక్రమ కేసులతో ఇబ్బంది పడుతున్న ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

## 40మంది మృతి చెందినట్లు సమాచారం

## చాలామందికి గాయాలు..

## కొందరి పరిస్థితి విషమం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలుసంయుక్త దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలోనే హార్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 45 మంది గాయపడినట్లు తెలిపింది. ఇరాన్ పారామిలిటరీ 'ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్'కు ఈ ప్రాంతంలో స్థావరం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు. సదరన్ ఇరాన్?లోని మినాబ్ సిటీలో ఉన్న ఒక ఎలిమెంటరీ గర్ల్స్ స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబులేసింది. ఈ దాడిలో 40 మంది విద్యార్థినులు చనిపోయారు. చాలా మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మినాబ్ సిటీ ఈ బాంబు దాడులతో వణికిపోయింది. మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సౌదీ అరేబియా, అబుదాబితో సహా 8 దేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో అటాక్ చేస్తుండటంతో యూఏఈ, బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలు భయంతో వణికిపోతున్నాయి. బెహ్రాయిన్‌లోని అమెరికా మిలటరీ బేస్‌పై ఇరాన్ బాంబు దాడులు చేసింది. ఈ దాడి దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఖతార్ రాజధాని దోహాలో కూడా రెండు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు ఖతార్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఇదిలా ఉండగా.. బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలపై ఇరాన్ అటాక్స్‌ను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది.

# యుద్ధం వేళ పలు విమానాలకు ఆటంకం

## శంషాబాద్ నుంచి పలు రూట్లలో విమానాలు రద్దు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన పలు విమానాలు రద్దయ్యాయి. ఇప్పటికే 10 విమానాలు రద్దు కావడంతో ప్రయాణికులు నిరాశగా వెనుదిరిగారు. దేశంలో ఉన్న పలు ఎయిర్ పోర్ట్‌ల నుంచి ఇరాన్ ఇజ్రాయిల్ వెళ్ళే విమానాలు రద్దు కావడం గమనార్హం. ఇప్పటికే ఇరాన్, ఇజ్రాయిల్‌లో అన్ని ఎయిర్ పోర్ట్‌లు మూసివేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఆర్మీ దాడులు చేస్తుండగా.. ఖతార్, బెహ్రాయిన్, కువైట్, యూఏఈలో ఉన్న అమెరికా ఫోర్సెస్‌పై ఇరాన్ మిస్సైల్స్‌తో విరుచుకుపడుతున్న పరిస్థితులున్నాయి. ఈ పరిస్థితుల్లో ఖతార్, కువైట్, యూఏఈ దేశాలు ఎయిర్ స్పేస్ ను క్లోజ్ చేశాయి. ఖతార్ రాజధాని నగరం దోహాలో పెద్ద ఎత్తున పేలుడు సంభవించింది. ఖతార్ డిఫెన్స్ మినిస్ట్రీ ఈ మిస్సైల్ అటాక్?ను ధృవీకరించింది. దోహా నగరాన్ని ఇరాన్ మిస్సైల్స్ టా÷-గ్గ÷ట్ చేసినట్లు తెలిసింది. ఇజ్రాయెల్ కూడాఎయిర్ స్పేస్‌ను క్లోజ్ చేసింది. టెల్ అవీవ్ ఎయిర్ పోర్ట్‌కు రాకపోకలు నిలిచిపోయాయి. మార్చి 7 వరకు ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్, లెబనాన్‌లోని బీరుట్, ఒమన్‌లకు విమానాలను నిలిపివేస్తున్నట్లు జర్మనీకి చెందిన విమానయాన సంస్థ లుఫ్తాన్సా తెలిపింది. శనివారం, ఆదివారం దుబాయ్‌కు బయలుదేరే విమానాలను కూడా ఈ ఎయిర్ లైన్ కంపెనీ నిలిపివేసింది. హంగేరీకి చెందిన తక్కువ ధర క్యారియర్ విజ్ ఎయిర్ సంస్థ.. మార్చి 7 వరకు ఇజ్రాయెల్, దుబాయ్, అబుదాబి, ఒమన్?లకు బయలుదేరే అన్ని విమానాలను తక్షణమే నిలిపివేసింది. ఇరాన్‌లో దాడుల తర్వాత డచ్ క్యారియర్ ఐఒఓ ఆమ్స్టర్డామ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్లే విమానాన్ని రద్దు చేసింది. ఢిల్లీ నుంచి -టెల్ అవీవ్ వెళ్లాల్సిన విమానాన్ని ఎయిర్ ఇండియా దారి మళ్లించింది. ఇజ్రాయెల్ గగనతలం మూసివేయడంతో ఎయిర్ ఇండియా ఢిల్లీ-టెల్ అవీవ్ విమానాన్ని (ఎ139) ముంబైకి మళ్లించడం గమనార్హం.

# యాదగిరీశుడి సేవలో త్రిపుర గవర్నర్

**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారిని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రాసేనా రెడ్డి దర్శించుకున్నారు. శనివారం ఉదయం కుటుంబసమేతంగా యాదగిరిగుట్టకు చేరుకున్న ఆయన.. వీవీఐపీ అతిథి గృహం నుంచి ప్రధానాలయంలోకి వెళ్లారు. ఆలయ ముఖ మండపం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలోకి తీసుకెళ్లి స్వయంభు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వారికి ప్రధానార్చక బృందం వేద ఆశీర్వచనం చేయగా.. ఏవో భవానీ స్వామి వారిప్రసాదాన్ని అందజేశారు.

# మున్సిపల్ ఎన్నికల కేసు

## మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్ అరెస్ట్

**మెదక్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మున్సిపల్ ఎన్నికల మసయంలో కాంగ్రెస్ నాయకులతో పాటు ఎమ్మెల్యేపై దాడి చేసి, హత్యకు యత్నించారని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే 13 మంది బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి సంగారెడ్డి జైలులో ఉంచగా.. తాజాగా మల్లికార్జున గౌడ్‌ను అరెస్టు చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మెదక్ పట్టణంలోని మల్లికార్జున గౌడ్ నివాసానికి శనివారం తెల్లవారుజామున భారీగా పోలీసులు మోహరించారు. ఇంట్లోకి వెళ్లి ఆయన్ను అరెస్టు చేశారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున మల్లికార్జున గౌడ్ నివాసానికి చేరుకున్నారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ అరెస్టులు చేస్తున్నారని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో మల్లికార్జున రెడ్డిని అరెస్టు చేసి మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# ఇరాన్‌పై యుద్ధంతో క్రూడ్ ఆయిల్‌కు కొరత

## భారీగా ధరలు పెరిగే అవకాశం ఉందని వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముదురుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ సెగలు రేగుతున్నాయి. ఈ యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా పరుగులు తీయడం ప్రారంభించాయి. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లోనే బ్రెంట్ క్రూడ్ ధర 2? మేర పెరిగి, బ్యారెల్‌కు 72.48 డాలర్ల వద్ద స్థిరపడింది. యుద్ధం గనుక మరిన్ని రోజులు కొనసాగితే.. ఈ ధర బ్యారెల్‌కు 80 డాలర్ల మార్కును దాటుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దిగుమతులపై ఆధారపడిన భారతదేశంలోని సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టేలా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు కారణం కానుంది. ముఖ్యంగా అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. ఇరాన్ ఉత్తరాన.. ఒమన్, యూఏఈ, దక్షిణాన ఉన్న ఈ సన్నని సముద్ర మార్గం ప్రపంచ చమురు సరఫరాకు గుండెకాయ లాంటిది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే క్రూడ్, ఒఔఉలో దాదాపు 20 నుంచి 30 శాతం ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఒకవేళ ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా ఇరాన్ ఈ జలసంధిని దిగ్బంధిస్తే.. ప్రపంచ ఇంధన మార్కెట్ కుప్పకూలే ప్రమాదం ఉంది. రోజుకు దాదాపు 2 కోట్ల బ్యారెళ్ల చమురు ఈ మార్గం ద్వారానే సరఫరా అవుతుండటంతో.. సప్లై చైన్ తెగిపోయి పెట్రో ధరలు ఆకాశాన్ని తాకడం ఖాయం. భారత్ విషయానికి వస్తే.. మన దేశానికి అవసరమైన క్రూడ్ లో దాదాపు 60-70 శాతం పశ్చిమ ఆసియా దేశాల నుండే వస్తోంది. ప్రస్తుతం భారత్ ఇరాన్ నుంచి నేరుగా చమురు దిగుమతి చేసుకోకపోయినప్పటికీ.. సౌదీ అరేబియా నుంచి 13-17?, ఇరాక్ నుంచి 24?, యూఏఈ వంటి దేశాలపై ఎక్కువగా ఆధారపడుతోంది. ఈ దేశాలన్నీ చమురు రవాణాకు హోర్ముజ్ జలసంధినే వాడుతుంటాయి. ఈ నేపథ్యంలో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంటే.. రవాణా ఖర్చులు, ఇన్సూరెన్స్ ప్రీమియంలు పెరిగి దేశీయంగా పెట్రోల్, డీజిల్ లీటరు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ద్రవ్యోల్బణంతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు, ఇంధన ధరల పెంపు నిత్యావసర వస్తువుల రేట్లను భారీగా పెంచేస్తుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అమెరికా తన క్షిపణి దాడులను ఇరాన్ సైనిక స్థావరాలకే పరిమితం చేసినప్పటికీ.. ఇరాన్ గనుక ఆర్థికపరమైన ఒత్తిడి తెచ్చేందుకు చమురు సరఫరాను అడ్డుకుంటే పరిస్థితి చేయిదాటిపోతుంది. దాదాపు 500 బిలియన్ డాలర్ల విలువైన క్రూడ్ ట్రేడ్ ఈ చిన్న సముద్ర మార్గంపైనే ఆధారపడి ఉంది. ఇరాన్ తన సైనిక బలగాలను హోర్ముజ్ ప్రాంతంలో మోహరించడం అంతర్జాతీయ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. చమురు ధరల పెరుగుదల వల్ల కలిగే ఆర్థిక నష్టాన్ని తగ్గించేందుకు భారత్ వంటి దేశాలు వ్యూహాత్మక చమురు నిల్వలను సిద్ధం చేసుకోవాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది. ఈ ఉద్రిక్తతలు ఎన్ని రోజుల్లో తగ్గుతాయనే అంశంపై సందిగ్ధత కొనసాగుతున్న వేళ వాహనదారులు కూడా రేట్లు పెరగటానికి ముందే ఫుల్ ట్యాంక్ చేయించుకుంటే మంచిదని భావిస్తున్నారు.

# కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

## గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు నిర్మాణాలు

## హరీష్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వ వివరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హరీశ్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరించింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్, ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది. ఓహెచ్‌టీ, సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. 592 మీటర్ల ఎత్తులో భూభాగం - గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. బోజగుట్ట రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.అంతేకాకుండా కరెంట్ ఛార్జీలు భారీగా ఆదా అవుతాయని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇక గోదావరి ఫేజ్- ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 300 ఎంజిడి నీటి తరలింపు లక్ష్యంగా నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

## కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర

## ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ

## తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనున్నది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటళు ,, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండనున్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం.వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోట్గి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం.కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు.పపంచంలోముందస్తుగా నివారించగలిగే ఏకైక క్యాన్సర్ ఇదే. ఈ క్యాన్సర్ 99.7శాతం మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం.

# దేవాదాయశాఖలో ప్రతి సోమవారం ధర్మవాణి

## అంతర్గత సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

ఎండోమెంట్స్ కమిషనర్ శ్రీ హనుమంతరావు ఆదేశాల మేరకు తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖలోని సమస్యల పరిష్కారార్థం ప్రత్యేక కార్యక్రమమైన 'ధర్మవాణి' కి శ్రీకారం చుట్టారు. శాఖలోని ఎవరైనా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి డైరెక్టర్ కార్యాలయంలో. ఉద్యోగులు, అర్చకులు లేదా ఇతరులు ఎవరైనా సరే డైరెక్టర్ గారిని కలవవచ్చని తెలిపారు. ఈ 'ధర్మవాణి' కార్యక్రమంలో ధర్మబద్ధమైన సమస్యలను తక్షణమే లేదా గరిష్టంగా వారం రోజులలో పరిష్కరిస్తామని తెలిపారు. శాఖ ప్రధాన కార్యాలయం, డీసీ, ఏసీ, ఈఓ కార్యాలయాల్లో చేయాల్సి ఉండి చేయని పనులు లేదా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దరఖాస్తు పరిష్కారమైన తర్వాత సంబంధిత వ్యక్తులకు కార్యాలయం నుండి సమాచారం అందజేస్తామని డైరెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

ఆదివారం 01 మార్చి 2026

9

www.prajaveekshanam.in

# బాణాసంచా ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

### మృతులు కుటుంబాలకు 2లక్షల పరిహారం ప్రకటన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

# 27నుంచి ఒంటిమిట్ట వార్షిక బ్రహ్మోత్సవాలు

### బుక్‌లెట్‌ను విడుదల చేసిన టిటిడి ఛైర్మన్

### పరాభవనామ పంచాంగం ఆవిష్కరణ

**తిరుమల,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను ఈవో ఎం.రవిచంద్రతో కలిసి తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవన్‌లో శనివారం బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. మార్చి 27 నుంచి ఏప్రిల్ 5 వరకు ఒంటిమిట్ట శ్రీ కోందండరామాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 1న రాష్ట్ర పండుగగా శ్రీ సీతారాముల కల్యాణాన్ని తితిదే అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి అనుగ్రహంతో శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సకల ఐశ్వర్యాలు సమకూరాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ధర్మ ప్రచారంలో భాగంగా తితిదే ప్రతి ఏడాది ఉగాది నాటికి పంచాంగాలను ముద్రించి అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాబోయే శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని ఆకర్షణీయంగా ముద్రించింది. పంచాంగాన్ని తితిదే ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వేంకటకృష్ణ పూర్ణ ప్రసాద్ సిద్ధాంతి రచించారు. రాజాధి నవనాయకుల ఫలితాలతోపాటు రాశిఫలాలు, వధూవర గుణమేళనం, వివాహాది సుముహూర్త నిర్ణయాలు, తితిదేలో నిర్వహించే విశేష ఉత్సవాలు తదితర విషయాలను చక్కగా వివరించారు.



# శారద పీఠం భూములు కొనసాగింపు

### జలమండలికి కేటాయింపులు రద్దు

### అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ముఖ్యమంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.

# భూదాన్ భూములు వ్యవహారంలో సంయమనం పాటించండి

### అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా కలెక్టర్‌కు ఆదేశం

### పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది

### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

ఖమ్మం జిల్లాలో భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్ధించాల్సిన పరిస్థితి వస్తుంది. భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గూడు ఇచ్చే బాధ్యత నాది. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టింది, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను. అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు.

# 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై చర్చ

### అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం

### కాకినాడ ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు ఘటనపై సిఎం దగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 23కి చేరింది. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సూళ్లూరుపేట ఆర్‌డివో కార్యాలయంలో ఎసిబి సోదాలు

**సూళ్లూరుపేట,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో శనివారం అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యాలయంలో గత కొంతకాలంగా జరుగుతున్న అవినీతిపై వరుస ఫిర్యాదుల అందిన నేపథ్యంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఏసిబి అధికారులు పలు కీలక ఫైళ్లు, భూములకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే అధికారుల పనితీరుపై విచారిస్తున్నారు. రైతు వద్ద అడంగల్ లో పేరు మార్చేందుకు భారీ మొత్తంలో నగదు తీసుకుంటూ జూనియర్ అసిస్టెంట్ హేమంత్, సీనియర్ అసిస్టెంట్ సిరాజ్ లు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. పట్టుబడ్డ వారి నుండి 40,000

# వేట్లపాలెం ఘటనలో 23కు చేరిన మృతుల సంఖ్య

### ఘటనా స్థలిని పరిశీలించిన సిఎం చంద్రబాబు

### మృతుల కుటుంబాలకు 20లక్షల చొప్పన సాయం

### క్షతగాత్రులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో పూర్తి చికిత్స

### బాణాసంచా తయారీ కేంద్రాల్లో పక్కాగా నిబంధనలు

### పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం

**కాకినాడ,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 21కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. సిఎం వెంట హోంమంత్రి అనిత, బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉన్నారు.

# వేట్లపాలెం ఘటనపై డిప్యూటి సిఎం దిగ్భ్రాంతి

### బాధితులకు పూర్తి అండగా ఉంటామని ప్రకటన

**కాకినాడ,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

కాకినాడ జిల్లాలో ఓ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడులో 21 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన సమయంలో 30 మంది కార్మికులు బాణసంచా కేంద్రంలో ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన ఆయన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా కల్పించారు. ఈ దురదృష్టకర ఘటన గురించి తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నానని అన్నారు. కాకినాడ కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేశారని తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ నుంచి ఇంకా పేలుళ్లు వస్తున్నాయని అధికారులు తెలిపారన్నారు. ఈ పేలుళ్లకు కారణాలపై విచారణ చేస్తున్నామని అన్నారు. బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచి భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకు ధైర్యం చెప్పి, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మంత్రి కందుల దుర్గేశ్, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశర చేశానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ రక్షణమంత్రి హతం ప్రకటించిన ఇజ్రాయిల్

టెహ్రాన్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం): ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా శనివారంనాడు చేపట్టిన దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నాసిర్జాదే మృతి చెందినట్టు తెలుస్తోంది. ఇజ్రాయెల్ మిటలరీ ఆపరేషన్స్ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. అయితే దీనిపై ఇరాన్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అమీర్ నాసిర్జాదే 2024 ఆగస్టు నుంచి ఇరాన్ రక్షణ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇరానియన్ సాయుధ దళాల డిప్యూటీ ఆఫ్ స్టాఫ్‌గా, ఇరాన్ ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా సేవలందించారు. ఇదే దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమామండర్ మహమ్మద్ పాక్పౌర్ కూడా మరణించినట్టు మీడియా కథనాలు

# పశ్చిమాసియాకు విమనాలు నిలిపివేత

### ఎయిరిండియా,ఇండిగో సర్వీసుల రద్దు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

ఇరాన్ లక్ష్యంగా ఇజ్రాయెల్–అమెరికా సంయుక్తంగా దాడులు జరుపుతుండటంతో పశ్చిమాసియా భగ్గుమంటోంది. ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ప్రతిదాడులు జరుపుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్‌కు పలు దేశాలు తమ విమాన సర్వీసులను రద్దు చేశాయి. పశ్చిమాసియాకు విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్టు ఇండిగో, ఎయిరిండియా ప్రకటించాయి. గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితుల దృష్ట్యా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులను రద్దు చేసినట్టు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ప్రయాణికులు, సిబ్బంది భద్రత తమకు కీలకమని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. పశ్చిమాసియాకు విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన విమానయాన సంస్థల్లో ఎయిర్ ఫ్రాన్స్, ఎయిరిండియా, బ్రిటిష్ ఎయిర్ వేస్, ఐబీరియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, జపాన్ ఎయిర్‌లైన్స్, ఎల్‌ఓటీ ఎయిర్‌లైన్స్, లుఫ్తాన్సా, నార్వేజియన్ ఎయిర్, టర్కిష్ ఎయిర్‌లైన్స్, వర్జిన్ అట్లాంటిక్, ఖతార్ ఎయిర్‌వేస్, ఎయిర్ అల్జీరియా, స్కాండేవియన్ ఎయిర్‌లైన్స్, విజ్ ఎయిర్ ఉన్నాయి. ఇరాన్ లక్ష్యంగా క్షిపణులు, బాంబులతో ఇజ్రాయెల్ శనివారంనాడు దాడులకు దిగింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు పేలుళ్లతో దద్దరిల్లాయి. ముప్పును ముందస్తుగా నివారించేందుకు ఈ దాడులు జరిపినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఆ వెంటనే అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తగా సైనిక చర్యకు దిగిట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'గా తమ సైనిక చర్యను అమెరికా, 'ఆపరేషన్ రోరింగ్ లయన్'గా తమ సైనిక చర్యను ఇజ్రాయెల్ ప్రకటించుకున్నాయి. మరోవైపు, ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. యూఏఈ, కువైట్, ఖతర్‌లలో పేలుళ్లు వినిపించినట్టు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. తమదేశంలోని అమెరికా నేవీ 5వ ఫ్లీట్‌పై క్షిపణి దాడి జరిపినట్టు బహ్రెయిన్ ధ్రువీకరించింది. అయితే ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో బహ్రెయిన్ బేస్ నుంచి ఇప్పటికే తమ నౌకలను అమెరికా నేవీ ఉపసంహరించుకున్నట్టు తెలుస్తోంది.

# రాష్ట్రంలో దెబ్బతిన్న శాంతిభద్రతలు

### ఎమ్మెల్యే కాటిపల్లికే రక్షణ లేకుండా పోయింది

### అసెంబ్లీలో కామారెడ్డి వ్యవహారంపై నిలదీస్తాం-ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టీకరణ

**కామారెడ్డి,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిందని బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డికి భద్రత లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు.

# ఇరాన్‌పై బాంబుల వర్షం

### సురక్షిత ప్రాంతానికి ఖమేనీ తరలింపు

**టెహ్రాన్,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా యుద్ధం మొదలుపెట్టాయి. 'ఆపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇజ్రాయెల్ క్షిపణులు, బాంబులతో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై శనివారంనాడు విరుచుకుపడింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరిగాయి. ఖమేనీ, అధ్యక్ష భవనాలే టార్గెట్‌గా ఈ మెరుపు దాడులు జరిగినట్టు చెబుతున్నారు. దాడుల సమయంలో ఖమేనీ టెహ్రాన్‌లో లేరని తెలుస్తోంది. ఇప్పటికే ఆయనను సురక్షిత ప్రాంతానికి తరలించినట్టు చెబుతున్నారు. అయితే ఆయనను ఎక్కడకు తరలించారు, ఎప్పుడు తరలించారనే వివరాలు వెల్లడి కాలేదు. ఖమేని ఇరాన్ వదిలి వెళ్లాలని, లేదంటే విడిచిపెట్టేది లేదని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. దీంతో ఖమేనీ లక్ష్యంగానే అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడులు మొదలుపెట్టినట్టు కథనాలు వెలువడుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా బలగాలు పెద్దఎత్తున సైనిక చర్యకు దిగినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన 8 నిమిషాల వీడియోను ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వాషింగ్టన్ సైనిక చర్యను ఆయన సమర్థించుకున్నారు. ఇరాన్ పాలకుల నుంచి అమెరికా ప్రజలకు ఉన్న ముప్పును తప్పించేందుకే సైనిక చర్యలకు దిగామన్నారు. ఇరాన్ కార్యక్రమాలు అమెరికాకు, అమెరికా బలగాలకు, విదేశాల్లోని తమ స్థావరాలు, ప్రపంచంలోని తమ మిత్రదేశాలకు ముప్పుగా ఉన్నాయన్నారు. మరోవైపు, ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్టు తెలుస్తోంది. యూఏఈ, కువైట్, ఖతర్‌లలో పేలుళ్లు వినిపించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. బహ్రెయిన్‌లోని అమెరికా నేవీ 5వ ఫ్లీట్‌పై క్షిపణి దాడి జరిపినట్టు ఆ దేశం ధ్రువీకరించింది. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో బహ్రెయిన్ బేస్ నుంచి ఇప్పటికే తమ నౌకలను అమెరికా నేవీ ఉపసంహరించుకున్నట్టు చెబుతున్నారు. ఖతర్ రెండు ఇరాన్ క్షిపణులను అడ్డుకున్నట్టు తెలుస్తోంది.

# తిరుపతి ఎస్వీ జూపార్క్‌కు అరుదైన వన్యప్రాణులు

## పరస్పర మార్పిడితో జంతువుల రాక

**తిరుపతి,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

తిరుపతి ఎస్వీ జూపార్కుకు త్వరలో అరుదైన వన్యప్రాణులు రానున్నాయి. విశాఖ జూపార్కు, హైదరాబాదు జూపార్కు, చెన్నైలోని క్రొకోడైల్ బ్యాంకు ట్రస్టు, గుజరాత్ రాష్ట్రం జాంనగర్‌లోని గ్రీన్స్ జువాజికల్ రెస్క్యూ అండ్ రిహాబిటేషన్ సెంటర్ నుంచి మొత్తం 61 వన్యప్రాణులు తిరుపతికి రానున్నాయి. పరస్పర వన్యప్రాణి మార్పిడి విధానం ద్వారా వీటిని తెప్పించనున్నట్లు ఇక్కడి జూ అధికారులు చెప్పారు. తిరుపతినుంచి గరియల్-2, ఇండినగ్ గౌడ్-2, జపనీస్ కోయల్ -4, మస్కోవి డెక్ -4, గే పిలికాన్ -2, వైటఖ్ ఈబీస్ 2 హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్కుకు పంపిస్తారు. అక్కడినుంచి మగ్గర్ క్రోకోడైల్స్ -4, ఇండియన్ మౌస్ డీర్-6, రింగ్ నెక్కుడ్ పీసెంట్ -2, గో÷-డలెన్ పీసెంట్-2, సిల్వర్ పీసెంట్ -1, రెడ్ జంగిల్ ఫోవల్ -2, జంధ్యాకోనూరే 2 ఇక్కడికి రానున్నాయి. మద్రాస్ క్రొకోడైల్ బ్యాంకు ట్రస్టు నుంచి మొసళ్లు-5, ఉప్పునీటి మొసళ్లు 2, ఎల్లో అనకొండ-9 ఎస్వీ జూపార్కుకు రానున్నాయి. విశాఖలోని ఇందిరాగాంధీ జువాజికల్ పార్కు నుంచి ఒక తెల్లపుల్లి ఎస్వీ జూపార్కుకు రానుండగా ఇక్కడున్న తెల్లపులిని వారికి పంపిస్తారు. రెండు అడవికుక్కలు, ఒక తోడేలు, రెండు జింకలు, బూడిదరంగు అడవి కోళ్లు రెండు విశాఖ జూకు పంపించనున్నారు. దానికి బదులుగా అక్కడి నుంచి ఒక తోడేలు, రెండు అడవికుక్కలు, రెండు అడవిపిల్లులు, రెండు నీల్‌గై, నాలుగు గ్రీన్ ఇగ్వనాలను తిరుపతి జూపార్కుకు అందజేయనున్నారు. జామ్‌నగర్‌కు తెల్లపులి ఒకటి, ఇండియన్ గౌర్ రెండు, బ్లాక్ బక్-10, సాంబార్-10, బార్కింగ్ డీర్-2, మస్క్వేడక్-2, జాగ్వర్ ఒకటి అందజేస్తారు. దీనికి బదులుగా జీబ్రాలు 4, బ్లాక్ పాంథర్ రెండు, జిరాఫీలు రెండు, జాగ్వార్లు రెండు, రెడ్ నెక్కుడు వాలాబీ నాలుగు తిరుపతి ఎస్వీ జూపార్కుకు అందజేస్తారు.

# ఎపిలో జోరుగా పెన్షన్ల పంపిణీ

## విజయనగరంలో సిఎం చంద్రబాబు హాజరు

## పాలకొల్లులో మంత్రి నిమ్మల పంపిణీ

**అమరావతి,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

ఏపీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శరవేగంగా సాగుతోంది. మార్చి1 ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే శనివారం పింఛన్లను పంపిణీ చేపట్టారు. ఉదయం 11 గంటల నాటికి సుమారు 82 శాతం మేర పింఛన్లు అందజేశారు. ప్రభుత్వం 62.76 లక్షల మంది లబ్దిదారులకు రూ. 2,725 కోట్లు విడుదల చేసింది. ఇప్పటి వరకు 51.86 లక్షల మందికి పింఛన్లు పంపిణీ అయ్యాయి. స్వర్ణవార్డు, స్వర్ణగ్రామ సిబ్బంది.. లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదుగా అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలస గ్రామంలో అక్కడ లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేపట్టారు. మరోవైపు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. వృద్ధురాలికి పింఛన్ అందజేసి ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలకు జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. అసెంబ్లీ నుంచి ఎస్కేప్, శాసనమండలికి వాకౌట్, రోడ్డుపై రప్పా రప్పా సంస్కృతి వైసీపీదని విమర్శించారు. 2029లో అధికారంలోకి వస్తే రాక్షసత్వం ప్రదర్శిస్తా మన్న వైసీపీ వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. మానవత్వంతో పనిచేసే కూటమి ప్రభుత్వమా లేక రాక్షసత్వం గల వైసీపీనా అని ప్రజలు తేడా బేరీజు వేసుకోవాలన్నారు. జగన్.. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోకుండా తప్పిదాలు చేస్తున్నారని తెలిపారు. పురాణకాలంలో యజ్ఞాలను అడ్డుకున్న రాక్షసుల్లా నేడు అభివృద్ధిని, మంచి కార్యక్రమాలను అడ్డుకునే దుష్టశక్తిగా వైసీపీ తయారైందంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యలు చేశారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

## వివిధ స్కూళ్లలో విద్యార్థుల ప్రదర్శనలు

**కోనసీమ,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

ఆలమూరు మండల కేంద్రంలోని శ్రీ సిద్దార్థ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 28న ఈ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ఏడాది స్కిన్నోవా .26 పేరుతో ఈ సైన్స్ దినోత్సవం లో దయినందిన జీవితంలో విజ్ఞాన శాస్త్ర ప్రాధాన్యతను వివరించే విధంగా విద్యార్థులు వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు. విద్యార్థిని విద్యార్థుల్లో సృజనాత్మక, తార్కిక మేధస్సును పెంపొందించే ఈ ప్రదర్శనలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ , రామన్ ఎఫెక్ట్ను కనుగొని భారతదేశానికి నోబెల్ బహుమతిని తీసుకువచ్చిన సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ నమూనాలు, ప్రదర్శనలను ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా రాకెట్ నమూనా, ఎలక్ట్రిక్ బెల్, వాల్కనో, విండ్ మిల్, సబ్మెరైన్స్ మొదలైన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ గుణశేఖర్, జెస్సి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టు వర్కులను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా విచ్చేసిన టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ నాగిరెడ్డి వెంకటరత్నం, నేతలు సిరంగుల సతీష్, నాగిరెడ్డి సత్యానందం, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రాజెక్ట్స్ చక్కగా చేసుకుని వచ్చిన విద్యార్థులను వెంకటరత్నం అభినందించారు. అలాగే స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాసరావు, స్కూల్ ఇన్చార్జులు దూలం స్వామి , ఎన్.కావ్య , సైన్స్ టీచర్స్ యు.శిరీష, కే.ఉషశ్రీ, జె.అజయ్, ఉపాధ్యాయులు విద్యార్థుల నైపుణ్యాన్ని కొనియాడుతూ ప్రశంసించారు.

# దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్

## చీపురుపల్లి సిహెచ్‌సిలో ప్రారంభించిన చంద్రబాబు

**విజయనగరం,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

దేశవ్యాప్తంగా హెచ్‌పివి వేక్సినేషన్ జరుగుతోన్న వేళ ఎపి రాష్ట్రంలోనూ టీకా కార్యక్రమం కొనసాగుతోంది. శనివారం విజయనగరం జిల్లాలోని చీపురుపల్లి సిహెచ్‌సిలో హెచ్‌పివి వేక్సినేషన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..గర్భాశయ కేన్సర్ రాకుండా బాలికలు ఈ వ్యాక్సిన్స్ వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒకసారి వ్యాక్సిన్ వేసుకుంటే జీవితాంతం రక్షణ ఉంటుందని చెప్పారు. బాలికలు, వారి తల్లితండ్రులతో మాట్లాడి యోగక్షేమాలను తెలుసుకున్నారు. చీపురుపల్లి సిహెచ్‌సి పరిశుభ్రంగా ఉందని సిఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జ్యూడిషియల్ అకాడమికి నేడు శంకుస్థాపన

**అమరావతి,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

రాజధాని అమరావతిలో ఆదివారం జ్యుడీషియల్ అకాడమీ నిర్మాణానికి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేయనున్నారు. తుళ్లూరు మండలం దొండపాడు సమీపంలోని ఈ -4,ఎన్16 జంక్షన్ వద్ద 6.5 ఎకరాల్లో రూ165 కోట్ల వ్యయంతో జుడీషియల్ అకాడమీ నిర్మాణం జరగనుంది. ప్రస్తుతం మంగళగిరిలోని అద్దె భవనంలో జ్యుడీషియల్ అకాడమీ కొనసాగుతోంది. హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్,సీఎం చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్,ఇతరులు హాజరుకానున్నారు. అకాడమీ శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లలో ప్రభుత్వం యంత్రాంగం నిమగ్నమైంది.

# సిఎస్‌గా బాధ్యతలు చేపట్టిన సాయిప్రసాద్

## పలుఉవరు ఉద్యోగులు అభినందనలు

**అమరావతి,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లోని పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది.. కొత్త సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ అధికారి సాయి ప్రసాద్ ఉమ్మడి ఏపీలోనే కాకుండా విభజిత ఎపి రాష్ట్రంలోనూ కీలక పదవులు నిర్వహించారు. జి.సాయి ప్రసాద్ స్వస్థలం.. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని మట్టిగుంట గ్రామం. రాష్ట్రంలో వివిధ జిల్లాల కలెక్టర్‌గా పనిచేసిన ఆయన.. 2024 జూన్ నుంచి జలవనరల శాఖ కార్యదర్శిగా, 2025 జనవరి నుంచి సీఎం ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అదనపు బాధ్యతలను కూడా ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. 2019 నుంచి 2014 మధ్య కాలంలో ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ సీఎండీ, ఇంధనశాఖ ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శి, సీసీఎల్‌ఏగా వ్యవహరించారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ ఉద్యోగ విరమణ అనంతరం నూతన సీఎస్‌గా సాయిప్రసాద్ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నవంబర్ 29న ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే.

# పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

## సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాం

## ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి..

## సిఎం ఆదేశాలతో ఘటనా స్థలికి అనిత

**విజయనగరం,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనపై ఆరా తసిన సిఎం అధికారులతో మాట్లాడారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రికి ప్రమాద ఘటన గురించి అధికారులు తెలియజేశారు. దీంతో విజయనగరం నుంచే ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. ప్రమాదానికి కారణాలు... ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. ప్రమాదం జరిగిన సూర్య ఫైర్ వర్క్సులో 20 మంది వరకు పని చేస్తున్నారని అధికారులు తెలియజేశారు. బాణసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులు ఘటనాస్థలానికి వెళ్లాల్సిందిగా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లోనూ స్పందించారు సీఎం. బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని ఆదేశించామని చెప్పారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని.. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. పేలుడు ఘటనలో బాధిత కుటుంబాలను ఆదుకుంటామని చంద్రబాబు తెలిపారు. బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. కార్మికుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో సీఎం పర్యటన సందర్భంగా అక్కడ ఉన్న ఆమె.. హుటాహుటీన సంఘటన స్థలికి బయల్దేరి వెళ్లారు. కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఎప్పటికప్పుడు మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాతికి గురయ్యాను. పలువురు మృత్యువాత పడటం మాటలకు అందని విషాదం. మృతులకు నివాళులు అర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం అని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పేలుడు ఘటనపై ఇంఛార్జి మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఘటనాస్థలికి వైద్యులను పంపించి తక్షణ వైద్యసాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# కూటమి సర్కార్ రాకతో పరిశ్రమల వెల్లువ

## బ్లూజెట్ హెల్త్ కేర్‌కు లోకేశ్ శంకుస్థాపన

**అనకాపల్లి,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

రాంబిల్లి మండలం సీతపాలెం సమీపంలో 'బ్లూ జెట్ హెల్త్ కేర్' ఔషధ తయారీ యూనిట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. మంత్రి నారా లోకేశ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. ఉత్తరాంధ్రలో మరో భారీ ఔషధ తయారీ పరిశ్రమకు శ్రీకారం జరిగిందని తెలిపారు. ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో బ్లూజెట్ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు లోకేశ్. ఈ పరిశ్రమకు ప్రభుత్వం 102.48 ఎకరాల భూమిని కేటాయించిందని చెప్పారు. మూడు దశల్లో అత్యంత వేగంగా ఫార్మా కంపెనీని నిర్మించనున్నారని తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. రూ. 2,300 కోట్ల వ్యయంతో ఔషధ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 102.48 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం జరుగనుంది. మూడు దశల్లో అత్యంత వేగంగా నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 1,750 మందికి బ్లూ జెట్ పరిశ్రమ ఉద్యోగాలను కల్పించనుంది.కేంద్రంలో నరేంద్ర మోదీ.. ఏపీలో చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా అన్నారు. ఆ సంస్థ ఫార్మాస్యూటికల్ ఇంటర్మీడియట్లు, కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకు రూ.2,300 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 1,750 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఏపీకి బ్లూజెట్ సంస్థ రావడం శుభసూచికం. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కారు కాదు.. డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు నడుస్తోంది. నమో అంటే నరేంద్ర మోదీ అని అందరికీ తెలుసు. ఏపీలో నమో అంటే.. నాయుడు, మోదీ అని అంటారని లోకేశ్ పేర్కొన్నారు.

# బాణాసంచా తయారీ కేంద్రంలో విస్ఫోటనం

## పేలుడు ఘటనలో 20మంది మృతి...పలువురికి గాయాయాలు

## సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన

## పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ

## 5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి

## రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు

**కాకినాడ,ఫిబ్రవరి28(ప్రజా వీక్షణం):**

కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో శ్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పేందుకు 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో రంగంలోకి దిగారు. తీవ్రంగా



గాయపడిన 8 మందిని అంబులెన్స్‌లో స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు సమాచారం. బాణసంచా పరిశ్రమను అడపా నాని కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి బాణసంచా తయారు చేయడం వల్లే ఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు సంభవించి నప్పుడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ధాటికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు సంభవించే ప్రాంతానికి స్థానికులు చేరుకున్నప్పటికే అందులో చిక్కుకున్న పలువురు అగ్నికి ఆహుతయ్యారు. ఘటనాస్థలిలో శరీరభాగాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి. మృతుల్లో ఇప్పటి వరకు 11 మందిని పోలీసులు గుర్తించారు.

ప్రజాపీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

ఆదివారం 01 మార్చి 2026

www.prajaveekshanam.in

# జట్టులో చేరనున్న రింకు సింగ్



టీమ్ఇండియా యంగ్ క్రికెటర్ రింకు సింగ్ జట్టుతో చేరనున్నట్లు తెలుస్తోంది. అనారోగ్యంతో శుక్రవారం తన తండ్రి మరణించారు. దీంతో రింకు తన సొంత ఊరికి వెళ్లాడు. అయితే రింకు మళ్లీ జట్టుతో చేరనున్నట్లు బీసీసీఐ వర్గాలు జాతీయా మీడియాతో వెల్లడించాయి. దీంతో తండ్రి చనిపోయిన మరుసటి రోజే దేశం కోసం ఆడేందుకు సిద్ధమైన రింకుపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో ఆయన కుటుంబానికి ధైర్యం ఇవ్వాలంటూ దేవుడిని ప్రార్థిస్తున్నారు. కాగా, ఇటీవల అనారోగ్యానికి గురైన రింకు తండ్రి ఖాన్‌చంద్ సింగ్ ఆసుపత్రిలో జాయిన్ అయ్యారు. దీంతో రింకు రీసెంట్?గా అత్యవసర పరిస్థితుల్లో జట్టును వీడాడు. అయితే బుధవారం సాయంత్రానికి భారత్ శిబిరంలో చేరాడు. కానీ జింబాబ్వే మ్యాచ్?లో బరిలో దిగే ఛాన్స్ రాలేదు. అయితే శుక్రవారం తెల్లవారుజామున నొయిడాలోని ఓ ఆస్పత్రిలో ఖాన్?చంద్ తుది శ్వాస విడిచారు. ఇవాళ మధ్యాహ్నం అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ఇక ఆదివారం భారత్ కీలక మ్యాచ్ ఆడనుంది. ఈ వరల్డ్?కప్?లో సెమీస్ చేరాలంటే వెస్టిండీస్?తో మ్యాచ్?లో తప్పక నెగ్గాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో రింకు జట్టులోకి వస్తున్నాడు. అతడికి తుది జట్టులోనూ చోటు దక్కే ఛాన్స్ ఉంది. కోల్?కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. కొంతకాలంగా ఖాన్?చంద్ అడ్వాన్స్?డ్? స్టేజ్ లివర్ క్యాన్సర్?తో పోరాడుతున్నారు. ఇటీవల ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. గత నాలుగు రోజులుగా వెంటిలేటర్?పై ఉన్న ఆయన శుక్రవారం ఉదయం కన్నుమూశారు.రింకు తండ్రి ఖాన్?చంద్ సింగ్ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ కార్మికుడిగా పనిచేశారు. కొడుకు క్రికెట్?లోకి వచ్చిన తర్వాత కూడా కొంతకాలం అదే ప్రొఫెషన్?లో కొనసాగారు. సింపుల్?గా ఉండేవారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే రింకు క్రికెటర్ అయ్యాక సిలిండర్ డెలివరీ ఉద్యోగం మానేయాలని తన తండ్రిని పలుమార్లు కోరాడట. కానీ, దానికి ఆయన అంగీకరించలేదు. తన కుటుంబాన్ని పోషించడానికి, తన పిల్లలకు మంచి జీవితం అందించడానికి ఖాన్?చంద్ చాలా కృషి చేశారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి ఎదుర్కొంటున్నప్పటికీ రింకుకు క్రికెట?పై ఉన్న ఆసక్తి గమనించి అతడి కలలు నెరవేర్చేందుకు సపోర్ట్?గా నిలిచారు.మరోవైపు టీమ్ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, రింకు సింగ్ తండ్రి మరణంపై స్పందించారు. రింకు తన క్రికెట్ బాధ్యతలకు కట్టుబడి ఉన్నప్పటికీ, ఈ సమయంలో అతని కుటుంబానికి ఇది చాలా కష్టమైన సమయం అని అన్నాడు. రింకు తండ్రి మరణం వార్త విని ఆయన చాలా బాధపడ్డానని, తన ప్రార్థనలు ఎల్లప్పుడూ రింకు కుటుంబంతో ఉంటాయని పేర్కొన్నాడు.గతేడాది జూన్? 8న సమాజ్?వాది పార్టీ ఎంపీ ప్రియ సరోజ్?తో రింకు సింగ్ నిశ్చితార్థం జరిగింది. వీరిద్దరు ప్రేమించుకొని పెద్దల అంగీకారంతో పెళ్లి కుదుర్చుకున్నారు. అయితే మూడు నెలల్లోనే వీళ్ల పెళ్లి జరగాల్సి ఉండగా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తుంది. తాజా సమాచారం ప్రకారం వీరి వివాహం 2026 జూన్?లో జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. కానీ, అంతలోనే రింకు ఇంట్లో విషాదం జరిగింది. కాగా, రింకూ కాబోయే భార్య ప్రియా సరోజ్ అతి చిన్న వయసులోనే లోక్?సభకు ఎంపీగా ఎన్నికైన అతి కొద్దిమందిలో ఒకరిగా నిలిచారు. ఆమె తండ్రి కూడా స్థానికంగా ఎమ్మెల్యే.

## తొలిసారి రంజీ ట్రోఫీ కైవసం చేసుకున్న జమ్ముకశ్మీర్

### 67 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ట్రోఫీ కైవసం

జమ్మూ కశ్మీర్ రంజీ టీమ్ చరిత్ర సృష్టించింది. 67 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తొలి రంజీ ట్రోఫీని కైవసం చేసుకుంది. శనివారం కర్ణాటకతో ఫైనల్ మ్యాచ్ డ్రాగా ముగియడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన జమ్మూ కశ్మీర్‌ను విజేతగా ప్రకటించారు. 1959-1960లో రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేసిన జమ్మూ కశ్మీర్.. తన 67 ఏళ్ల దేశవాళీ చరిత్రలో రంజీ ట్రోఫీ ఫైనల్ చేరడం.. గెలవడం ఇదేతొలిసారి. ఈ చరిత్రాత్మక క్షణాల్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రత్యక్షంగా వీక్షించారు. జమ్మూ కశ్మీర్ క్రికెట్ మాజీ డైరెక్టర్, బీసీసీఐ ప్రెసిడెంట్ మిథున్ మన్హాస్ ఈ మ్యాచ్‌ను తొలి రోజు నుంచే దగ్గరుండి చూశాడు. 2025-26 సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన జమ్మూ కశ్మీర్.. ఫైనల్లోనూ కర్ణాటకను మట్టికరిపించింది. కర్ణాటకలోని హుబ్లి వేదికగా జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జమ్మూ కశ్మీర్ 584 పరుగులు భారీ స్కోర్ చేసింది. శుభమ్ పుండిర్(121) సెంచరీతో రాణించగా.. యవెర్ హసన్(88), కెప్టెన్ పరాస్ డొగ్రా(70), అబ్దుల్ సమద్(61), వధావన్(70), సాహిల్ లోత్రా(72) హాఫ్ సెంచరీలతో రాణించారు. కర్ణాటక బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(5/99) ఐదు వికెట్లతో సత్తా చాటాడు.అనంతరం కర్ణాటక 93.3 ఓవర్లలో 293 పరుగులకు ఆలౌటైంది. మయాంక్ అగర్వాల్(266 బంతుల్లో 21 ఫోర్లతో 160) ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఆకిబ్ నబీ(5/54) ఐదు వికెట్లు తీయగా.. సునీల్ కుమార్(2/51), యుద్ధ్వీర్ సింగ్(2/55) రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం జమ్మూ కశ్మీర్ రెండో ఇన్నింగ్స్‌లో 342/4 స్కోర్ వద్ద డిక్లేర్ ఇవ్వడంతో ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో కర్ణాటక కెప్టెన్ డ్రాకు అంగీకరించాడు. దాంతో టోర్నీ రూల్స్ ప్రకారం తొలి ఇన్నింగ్స్‌లో 291 పరుగుల ఆధిక్యాన్ని సొంతం చేసుకున్న జమ్మూ కశ్మీర్‌ను విజేతగా ప్రకటించారు. బారాముల్ల ఎక్స్‌ప్రెస్ ఆకిబ్ నబీ 60 వికెట్లతో జమ్మూ కశ్మీర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 10 మ్యాచ్‌ల్లో 12.56 సగటుతో అతను ఈ ఫీట్ సాధించాడు. బ్యాటింగ్‌లో 245 పరుగులు చేసిన ఆకిబ్ నబీకి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు దక్కింది. రంజీ ట్రోఫీ 2025-26లో విజేతగా నిలిచిన జమ్మూ కశ్మీర్‌కు బీసీసీఐ తరఫున 5 కోట్ల రూపాయల ప్రైజ్ మనీ అందనుంది. రన్నరప్ జట్టుకు కూడా 3 కోట్ల రూపాయల నజరానా దక్కనుంది.





## డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైన టీమిండియా

### వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ సిద్ధం

### నేడు కోల్‌కతా వేదికగా వెస్టిండీస్‌తో మ్యాచ్

### గెలుపే ప్రధాన లక్ష్యంగా బరిలోకి ఇరు జట్లు

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా డూ ఆర్ డై మ్యాచ్‌కు సిద్ధమైంది. తమ ఆఖరి సూపర్-8 పోరులో భాగంగా నేటి(ఆదివారం) రాత్రి కోల్‌కతా వేదికగా జరిగే మ్యాచ్‌లో వెస్టిండీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇరు జట్లకు ఈ మ్యాచ్ క్వార్టర్ ఫైనల్ లాంటిది. ఇందులో గెలిచిన జట్టు సెమీస్ చేరనుండగా.. ఓడిన జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించనుంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరు జట్లు గెలుపే లక్ష్యంగా సిద్ధమవుతున్నాయి.గత టీ20 ప్రపంచకప్ 2024 తర్వాత ఇరు జట్లు ఒక్కసారి కూడా తలపడలేదు. ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో టీమిండియాను చివరిసారిగా ఓడించిన ఏకైక జట్టు కూడా వెస్టిండీస్. 2023 ఆగస్టులో భారత్‌పై విండీస్ టీ20 సిరీస్ గెలిచింది. అనంతరం భారత్ ఒక్క సిరీస్ కూడా కోల్పోలేదు. గత మూడేళ్లుగా ఇరు జట్లలో చాలా మార్పులు జరిగాయి. భారత్ బలం రెట్టింపు అవ్వగా.. వెస్టిండీస్ కూడా పటిష్టంగా మారింది. ఈ మెగా టోర్నీలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన జట్టుగా వెస్టిండీస్ ఉంటే.. ఆ జట్టు కంటే 3 సిక్స్‌ల తక్కువతో రెండో స్థానంలో టీమిండియా ఉంది.అయితే బలబలాల పరంగా టీమిండియానే హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. విండీస్ కంటే భారత బౌలింగ్ విభాగం బలంగా ఉంది. మిస్టరీ స్పిన్‌తో పాటు వరల్డ్ క్లాస్ పేస్ బౌలర్లు ఉన్నారు. అయితే తమదైన రోజున విండీస్ ఆపడం ఎంత పెద్ద జట్టుకైనా కష్టం.ఈ కీలక పోరుకు టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రత్యర్థి జట్ల ఆఫ్ స్పిన్ మంత్రానికి చెక్ పెట్టేందుకు సంజూ శాంసన్ బరిలోకి దించుతూ టీమిండియా మేనేజ్‌మెంట్ రచించిన వ్యూహం ఫలించింది. దాంతో సంజూ, అభిషేక్ శర్మనే ఓపెనర్లుగా కొనసాగనున్నారు. ఇషాన్ కిషన్ ఫస్ట్ డౌన్‌లో ఆడనుండగా.. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ మిడిలార్డర్‌లో ఆడనున్నారు. జింబాబ్వే మ్యాచ్ తరహాలో టాప్-6 బ్యాటర్లు చెలరేగితే.. టీమిండియాకు తిరుగుండదు. శివమ్ దూబే, అక్షర్ పటేల్ లోయరార్డర్‌లో ఆడనున్నారు. బౌలింగ్‌లో విఫలమవుతున్న శివమ్ దూబేను తప్పించాలనుకుంటే రింకూ సింగ్ తుది జట్టులోకి వస్తాడు. కానీ ఈ సాహసం టీమిండియా చేయకపోవచ్చు.ఇక బౌలింగ్‌లో బుమ్రా సూపర్ ఫామ్ భారత్‌కు కలిసొచ్చే అంశం. అతనితో పాటు అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్‌తో కూడిన భారత బౌలింగ్ దాడిని ఎదుర్కోవడం వెస్టిండీస్‌కు పెద్ద సవాలే. మిగతా కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్, రింకూ సింగ్ బెంచ్‌కే పరిమితం కానున్నారు. జింబాబ్వేతో భారత తుది జట్టు(అంచనా)భారత్: అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా.



## గవాస్కర్ వరల్డ్ కప్ ఫేవరెట్ల లిస్టులో కనిపించని భారత్



టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుతున్న కొద్దీ అంచనాలు పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రీడా వర్గాల్లో పెను సంచలనం రేపుతున్నాయి. ఈసారి కప్పు గెలిచే ఫేవరెట్ జట్ల జాబితా నుంచి ఆయన టీమిండియాను పూర్తిగా పక్కన పెట్టేశారు. భారత్ సెమీఫైనల్ రేసులో ఉన్నప్పటికీ, టైటిల్ నెగ్గే సత్తా మాత్రం ప్రస్తుతానికి ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లకే ఉందని గవాస్కర్ కుండబద్దలు కొట్టారు. సొంత గడ్డపై జరుగుతున్న టోర్నీలో భారత్‌కు మద్దతు ఇవ్వకుండా, గవాస్కర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత సూపర్ 8 పరిస్థితులను గమనిస్తే.. భారత్, వెస్టిండీస్ జట్లు సెమీస్ బెర్త్ కోసం హోరాహోరీగా పోరాడుతున్నాయి. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగబోయే భారత్-వెస్టిండీస్ మ్యాచ్ సెమీస్ దిశగా అత్యంత కీలకం కానుంది. అయితే గవాస్కర్ మాత్రం సౌతాఫ్రికా, ఇంగ్లాండ్ జట్ల బౌలింగ్, బ్యాటింగ్ డెప్త్ చూసి ముగ్ధులయ్యారు. ముఖ్యంగా సౌతాఫ్రికా ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా దూసుకుపోతోంది. గ్రూప్ దశలో కెనడా, ఆఫ్ఘనిస్థాన్, న్యూజిలాండ్ వంటి జట్లను ఓడించి, సూపర్ 8లో భారత్, వెస్టిండీస్‌లపై కూడా విజయం సాధించి సెమీస్‌లో పాగా వేసింది. ఇక ఇంగ్లాండ్ జట్టుపై గవాస్కర్ ప్రశంసలు కురిపిస్తూ.. ఆ జట్టులో స్పిన్, పేస్ బౌలింగ్ విభాగం

## ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ విజయం

### సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు

### 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ పై విజయం

### కివీస్ సెమీఫైనల్ అవకాశాలు సంక్లిష్టం

సూపర్ 8లో ఇంగ్లాండ్ హ్యాట్రిక్ నమోదు చేసింది. తాజాగా న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్?లో 4 వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో గ్రూప్ 2లో సెమీస్ రేసు ఇంకా ఆసక్తికరంగా మారింది. కివీస్ నిర్దేశించిన 160 పరుగుల టార్గెట్?ను ఇంగ్లాండ్ 6 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లో ఛేదించింది. టామ్ బంటన్ (33 పరుగులు) రాణించాడు. విల్ జాక్స్ (32 పరుగులు), రెహాన్ అహ్మద్ (19 పరుగులు, 7 బంతుల్లో) చివర్లో మెరుపులు మెరిపించడంతో ఉత్కంఠ పోరులో ఇంగ్లిష్ జట్టు విజయం సాధించింది. కివీస్ బౌలర్లలో రచిన్ 3, మ్యాట్ హెన్రీ, లాకీ ఫెర్గ్యూసన్, గ్లెన్ ఫిలిప్స్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా ఓటమితో కివీస్ సెమీఫైనల్ అవకాశాలు అత్యంత సంక్లిష్టం అయ్యాయి. సూపర్ 8లో ఒక్కో విజయం, ఓటమి (మరో మ్యాచ్ రద్దు)తో న్యూజిలాండ్ మూడు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ ఫలితంతో పాకిస్థాన్ సంతోషంగా ఉంది. కివీస్ ఓడడంతో పాక్? సెమీస్? రేస్?లో ఉంది. రేపు శ్రీలంకతో జరగనున్న మ్యాచ్?లో పాక్ భారీ తేడాతో నెగ్గితే సెమీస్?కు అర్హత సాధిస్తుంది. ప్రస్తుతం కివీస్ రన్?రేట్ ం1.390 (3 పాయింట్లు)తో ఉండగా, పాకిస్థాన్ -0.461 (1 పాయింట్) మూడో ప్లేస్?లో ఉంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 20 ఓవర్లలో 159 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (39 పరుగులు), టిమ్ (35 పరుగులు) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్, విల్ జాక్స్, రెహాన్ అహ్మద్ తలో 2, లియామ్ డాసన్ 1 వికెట్ దక్కించుకున్నారు. తొలుత బౌలింగ్ అనంతరం బ్యాటింగ్?లో అదరగొట్టిన విల్ జాక్స్?కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రస్తుత టోర్నీలోనే ఈ అవార్డును విల్ జాక్స్ మూడుసార్లు అందుకోవడం విశేషం. దీంతో సింగిల్ టీ20 వరల్డ్?కప్? ఎడిషన్?లో అత్యధికసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్న రెండో క్రికెటర్?గా సికందర్ రజాతో సమానంగా నిలిచాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా మాజీ ఆల్?రౌండర్ షేన్ వాట్సన్ టాప్?లో ఉన్నాడు. అతడు 2012 టీ20 ప్రపంచకప్ ఎడిషన్?లో 4 సార్లు ఈ అవార్డు అందుకున్నాడు. ఈసారి ఆయా జట్లు గతంలోకంటే భిన్నంగా ఆలోచిస్తున్నాయి. ఈ క్రమంలోనే స్పిన్నర్లతో అత్యధిక ఓవర్లు బౌలింగ్ చేయిస్తున్నాయి. ఈ మ్యాచ్?లోనూ ఇరుజట్లు ఎక్కువగా స్పిన్ బలాన్నే ప్రదర్శించాయి. ఓవరాల్?గా 40 ఓవర్ల మ్యాచ్? (రెండు జట్ల బ్యాటింగ్ కలిపి)లో స్పిన్నర్లే మొత్తం 31 ఓవర్లు బౌలింగ్ చేయడం విశేషం. దీంతో టీ20 వరల్డ్?కప్?లో ఎక్కువ ఓవర్లు స్పిన్నర్లే బౌలింగ్ చేసిన మ్యాచ్?గా భారత్- పాక్ మ్యాచ్?తో సమంగా నిలిచింది. ఇదే సీజన్?లో శ్రీలంక వేదికగా ఇటీవల జరిగిన భారత్- పాక్? మ్యాచ్?లోనూ స్పిన్నర్లు 31 ఓవర్లు బౌలింగ్ చేశారు. అలాగే ఈ టోర్నీలోనే శ్రీలంక- న్యూజిలాండ్ మ్యాచ్?లోనూ 30 ఓవర్లు స్పిన్నర్లు బౌలింగ్ చేశారు. అంటే ఈ ఎడిషన్?లోనే మూడు మ్యాచ్?ల్లో 30పై చిలుకు ఓవర్లను స్పిన్నర్లు బౌలింగ్ చేశారు. లక్ష్య ఛేదనలో చివరి 18 బంతుల్లో ఇంగ్లండ్ విజయానికి 43 పరుగులు అవసరమయ్యాయి. పిచ్ స్లోగా ఉండటంతో న్యూజిలాండ్ విజయం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ గ్లెన్ ఫిలిప్స్ వేసిన 18వ ఓవర్‌లో రెహాన్ అహ్మద్ సిక్సర్ బాదగా.. విల్ జాక్స్ 6, 4, 4తో 22 పరుగులు పిండుకొని మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. క్రీజులో ఇద్దరు రైట్ హ్యాండ్ బ్యాటర్లు ఉండగా ఆఫ్ స్పిన్నర్ అయిన విల్ జాక్స్‌తో బౌలింగ్ చేయించి న్యూజిలాండ్ మూల్యం చెల్లించుకుంది. ఒకే ఓవర్‌లో 22 పరుగులు రావడంతో ఇంగ్లండ్ ఈజీగా మిగిలిన పరుగులను చేసి విజయాన్నందుకుంది. ఇంగ్లండ్ విజయంతో పాకిస్థాన్ సెమీస్ ఆశలు సజీవంగా ఉన్నాయి. శ్రీలంకతో శనివారం జరిగే తమ ఆఖరి సూపర్-8 మ్యాచ్‌లో మెరుగైన రన్‌రేట్‌తో విజయం సాధిస్తే పాకిస్థాన్‌కు సెమీస్ బెర్త్ దక్కుతుంది. న్యూజిలాండ్ రన్‌రేట్ మెరుగ్గా ఉన్న నేపథ్యంలో ఆ జట్టుకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.




## పాకిస్థాన్ మేనేజ్‌మెంట్ సంచలన నిర్ణయం

### శ్రీలంకతో మ్యాచ్‌లో

### బాబర్ కు దక్కని చోటు

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భాగంగా శ్రీలంకతో జరుగుతున్న డూ ఆర్ డై మ్యాచ్‌లో పాకిస్థాన్ మేనేజ్‌మెంట్ సంచలన నిర్ణయం తీసుకుంది. తమ వెటరన్ బ్యాటర్ బాబర్ ఆజామ్‌పై వేటు వేసింది. ఇంగ్లండ్‌తో జరిగిన గత మ్యాచ్‌లో జట్టు ఓటమికి కారణమైన బాబర్ ఆజామ్ చర్యలు తీసుకుంది. మొత్తం మూడు మార్పులతో బరిలోకి దిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని శ్రీలంక కెప్టెన్ దసన్ షనక తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. ఇది మంచి పిచ్.. మ్యాచ్ సాగుతున్న కొద్దీ మంచు ప్రభావం కూడా ఉండవచ్చు. మేం బేసిక్స్ తగ్గట్లు ఆడాలి. మూడు విభాగాల్లోనూ (బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్) రాణించాల్సి ఉంది. గెలిచినా ఓడినా.. అభిమానులు ఎప్పుడూ మాకు మద్దతుగా ఉంటారు, అది మాకు మంచి ప్రేరణనిస్తుంది. మా జట్టులో రెండు మార్పులు చేశాం.'అని షనక పేర్కొన్నాడు.సెమీఫైనల్ చేరేందుకు తమకు ఇదొక గొప్ప అవకాశమని పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా తెలిపాడు. 'ఇదొక గొప్ప అవకాశం. మేం బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. ఇలా అన్ని విభాగాల్లోనూ రాణించాల్సి ఉంది. అప్పుడే ఆశించిన ఫలితం దక్కుతుంది. మేం ఒక మంచి స్కోరును బోర్డుపై ఉంచి, వారిని తక్కువ పరుగులకే కట్టడి చేయడానికి ప్రయత్నిస్తాం. ఏం చేయాలో తెలిసినప్పుడు కొన్నిసార్లు అది కష్టంగా అనిపించవచ్చు. మరికొన్నిసార్లు సులభంగా అనిపించవచ్చు. ఇదొక మిశ్రమ అనుభూతి. మా జట్టులో మూడు మార్పులు చేశాం.'అని సల్మాన్ అఘా పేర్కొన్నాడు.

ప్రజావీక్షణం
దినపత్రిక





# దురంధర్ పార్ట్2 విడుదలకు సిద్ధం

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివేంజ్' విడుదలకు సిద్ధమవుతోంది. అయితే ఈ సినిమా రన్ టైమ్ వివరాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సినిమా నిడివి 220 నిమిషాలుగా ఉన్నట్లు సమాచారం. అంటే ఈ చిత్రం దాదాపు 3 గంటల 40 నిమిషాల సుదీర్ఘ రన్ టైమ్‌తో ప్రేక్షకులను అలరించబోతుంది. మొదటి భాగం 3 గంటల 34 నిమిషాలు తో పోలిస్తే ఇది 6 నిమిషాలు ఎక్కువ ఉన్నప్పటికీ, ప్రస్తుత కాలంలో అత్యంత సుదీర్ఘమైన నిడివి కలిగిన చిత్రాల జాబితాలో ఇది ఒకటిగా నిలుస్తోంది. ఈ చిత్ర కథాంశం విషయానికి వస్తే, మొదటి భాగంలో గ్యాంగ్‌స్టర్ రెహ్మాన్ డకైట్‌ను అంతం చేసిన తర్వాత, హమ్జా అలీ మజారీ పాత్రలో రణవీర్ సింగ్ తన తదుపరి లక్ష్యమైన ఐఎస్ఐ వ్యూహకర్త 'బడే సాబ్' (మేజర్ ఇక్బాల్)ను ఎలా ఎదుర్కొన్నాడు అనే ఉత్కంఠభరితమైన అంశాలతో ఈ సీక్వెల్ సాగనుంది. రణవీర్ సింగ్‌తో పాటు ఈ చిత్రంలో సంజయ్ దత్, ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా మరియు అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా, సారా అర్జున్ కథానాయికగా నటించింది. ఈ భారీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. అదే రోజున కన్నడ స్టార్ యాష్ నటిస్తున్న 'టాక్సిక్' కూడా విడుదలవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద ఈ రెండు భారీ చిత్రాల మధ్య గట్టి పోటీ నెలకొననుంది.

# స్పిరిట్ నుంచి వివేక్ ఒబెరాయ్ లుక్ విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబేరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఒబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది.ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలకపాత్ర పోషిస్తుండగా, సీనియర్ నటి కాంచన కూడా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఇప్పటివరకు చూడని విధంగా ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో పాటు పోలీస్ డ్రామా ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు టీజర్ సూచిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలతో పాటు చైనీస్, కొరియన్ సహా పలు విదేశీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 5న విడుదల కానుంది.




# రణబాలి నుంచి ఎందయ్యా సామీ సాంగ్ విడుదల

టాలీవుడ్ కొత్త జంట రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందనలకి స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇచ్చారు రణబాలి మేకర్స్. వీరిద్దరూ జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రణబాలి'. ఈ సినిమాలో విజయ్ 'రణబాలి'గా, రష్మిక 'జయమ్మ'గా నటిస్తున్నారు. ఇటీవల వివాహాబంధంలోకి అడుగుపెట్టిన వీరికి చిత్రబృందం స్పెషల్ సర్‌ప్రైజ్‌ని ఇస్తూ.. చిత్రంలోని రొమాంటిక్ మెలోడీ 'ఎందయ్య సామి' పాటను విడుదల చేశారు. ప్రముఖ సంగీత ద్వయం అజయ్-అతుల్ అందించిన ఈ పాట వినగానే ఆకట్టుకునేలా ఉంది. తెలుగులో 'ఎందయ్య సామి', తమిళంలో 'ఎదయ్యా సామి', హిందీలో 'ఓ మేరే సాజన్' అంటూ ఐదు భాషల్లో ఈ పాటను విడుదల చేశారు. పాటలో విజయ్, రష్మికల మధ్య కెమిస్ట్రీ మునుపటి 'గీత గోవిందం' రోజులను గుర్తు చేస్తోందని అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (మమ్మీ ఫేమ్) కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం.




# వెంకటప్పనాయుడుగా మోహన్ బాబు

కలెక్షన్ కింగ్ డాక్టర్ మోహన్ బాబు మరోసారి వెండితెరపై తన గంభీరమైన నటనతో అలరించబోతున్నారు. అజయ్ భూపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగపురం' అనే క్రేజీ ప్రాజెక్ట్ రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మోహన్ బాబు పోషిస్తున్న 'వెంకటప్పయ్య నాయుడు' పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో మోహన్ బాబు లుక్ ఎంతో పవర్ ఫుల్ గా, రాజసంతో ఉట్టిపడుతోంది. గర్వం, ధైర్యం కలగలిసిన ఒక గంభీరమైన పాత్రలో ఆయన కనిపించబోతున్నారని చిత్ర యూనిట్ పేర్కొంది. 'మహాసముద్రం', 'మంగళవారం' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్న దర్శకుడు అజయ్ భూపతి, మోహన్ బాబును ఒక సరికొత్త కోణంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంతో సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని వెండితెరకి పరిచయం కాబోతుండగా.. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాశా థడాని హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రముఖ నిర్మాతలు అశ్వినీదత్, జెమిని కిరణ్ ఈ చిత్ర నిర్మాణంలో పాలుపంచుకుంటున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నాడు.





Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com